News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

CK NEWS
చంద్ర కాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 03 | సంచిక :284 | ఖమ్మం | మంగళవారం నవంబర్ 25, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

# దిల్లీకి నోయిడా.. తెలంగాణకు కొడంగల్

త్వరలో పంచాయతీ ఎన్నికల ప్రకటన వస్తుందని సమాచారం ఉంది. మంచి వ్యక్తులనే ఎన్నుకోవాలి. నా వద్దకు వచ్చి పనులు చేయించుకునే వ్యక్తులను గెలిపించుకోవాలి. ఆడబిడ్డలకు ప్రభుత్వం అందిస్తున్న సారె.. కోటి మందికి నాణ్యమైన ఇందిరమ్మ చీరలు. వాటిని కట్టుకుని సర్పంచి ఎన్నికల్లో ఓట్లు వేసి ప్రభుత్వానికి మద్దతు తెలపాలి. సీఎం రేవంత్‌రెడ్డి





- అంతర్జాతీయ స్థాయిలో లగచర్ల పారిశ్రామికవాడ
- మహిళల ఉత్పత్తుల విక్రయానికి అమెజాన్‌తో సంప్రదింపులు
- కొడంగల్ సభలో సీఎం రేవంత్‌రెడ్డి
- సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ నిర్మాణానికి భూమిపూజ

దిల్లీకి నోయిడా ఎలాగో... తెలంగాణకు కొడంగల్ అలాగేనని ముఖ్యమంత్రి రేవం త్‌రెడ్డి అన్నారు. లగచర్ల పారిశ్రామిక వాడను అంతర్జాతీయ స్థాయిలో తీర్చిది ద్దుతామని చెప్పారు. సోమవారం వికారా బాద్ జిల్లా కొడంగల్‌లో రూ. 103 కోట్ల అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. విద్యార్థుల మధ్యాహ్న భోజనం తయారీకి అక్షయపాత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ నిర్మాణానికి మంత్రులు దామోదర్ రాజనర్సింహ, వాకిటి శ్రీహరిలతో కలిసి భూమిపూజ చేశారు. అనంతరం విద్యార్థులకు స్వయంగా వడ్డించారు. మద్దూరు మహిళా సమాఖ్యకు చెందిన ఆర్టీసీ బస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో సీఎం ప్రసంగించారు. “కొడంగల్ నియోజకవర్గంలోని లగచర్లలో పారిశ్రామికవాడ ఏర్పాటుకు భూసేకరణకు ప్రయత్నిస్తే కొందరు గిట్టనివారు రైతులను రెచ్చగొట్టారు. అధికా రులపై దాడులు చేయించి... వారిపై కేసులయ్యేలా చేశారు. అన్నదా తలతో మాట్లాడి... పరిహారం, ఇందిరమ్మ ఇళ్లు కేటాయించి లగచర్ల, హకీంపేట, పోలేపల్లిల్లో మూడు వేల ఎకరాలను సేకరించాం.

**ఆడబిడ్డల సంతోషంతోనే ఆర్థిక వృద్ధి**

ఆడబిడ్డలు సంతోషంగా ఉంటేనే రాష్ట్రం ఆర్థిక వృద్ధి సాధిస్తుంది. వారు ఆత్మగౌరవంతో జీవించాలనే ఉద్దేశంతో సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నాం. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించడంతో పాటు బస్సులకు యజమానులను

వివరాలు 2లో..



# పిచ్చి పిచ్చిగా మాట్లాడితే పుచ్చ పగుల్తది

## మాజీ మంత్రి నిరంజన్ రెడ్డికి కవిత వార్నింగ్

## అరాచకాలకు కేరాఫ్ అడ్రస్ ఆయన

- నీళ్లివ్వకుండానే నీళ్ల మంత్రి అని పేరు పెట్టుకుండు
- హరీశ్ రావు మనిషని సీఎం చర్యలు తీసుకోవడం లేదా?
- ఇవన్నీ పెద్ద సారుకు తెలియకుండా హరీశ్ అడ్డుపడుతుండన్న కవిత

మాజీ మంత్రి నిరంజన్ రెడ్డిపై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. తనను ఉద్దేశించి “పుచ్చు వంకాయ, సచ్చు వంకాయ” అంటూ అవమానకరంగా మాట్లాడుతున్నారని,

వివరాలు 2లో


# పటాన్‌చెరు ఎమ్మెల్యే సోదరుడి రూ.80 కోట్ల ఆస్తులను అటాచ్ చేసిన ఈడీ




- మహిపాల్ రెడ్డి సోదరుడు మధుసూదన్ రెడ్డి ఆస్తులు అటాచ్
- సంతోష్ శాండ్ అండ్ గ్రానైట్ వ్యాపారాల ద్వారా అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపణలు
- విచారణ జరిపి ఆస్తులు అటాచ్ చేసిన ఈడీ

వివరాలు 2లో..

# ఆపరేషన్ సిందూర్‌లో కృష్ణుడి సందేశాన్నే అనుసరించాం



చండీగఢ్: ప్రతీకారంతోనో, అత్యాశతోనో కాకుండా ధర్మ సంస్థాపన కోసం యుద్ధం చేయాలని పాండవులకు శ్రీకృష్ణ పరమాత్ముడు బోధించిన విధంగానే ఆపరేషన్ సిందూర్‌ను చేపట్టామని రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ పేర్కొన్నారు. ధర్మబద్ధమైన మార్గంలో పయనించేవారు ఎప్పుడూ భయపడకూడదని అర్జునుడికి శ్రీకృష్ణుడు చెప్పిన విషయాన్ని గుర్తుచేశారు. ప్రబోధించడం ద్వారా మాత్రమే కాకుండా చర్యలతో ధర్మాన్ని రక్షించాలని గీతలో చెప్పిందే తాము ఆచరించామని చెప్పారు. కురుక్షేత్ర విశ్వవిద్యాలయం,

వివరాలు 2లో..

# హైదరాబాద్‌లో డ్రగ్స్ ముఠాలపై ఎస్‌ఓటీ ఉక్కుపాదం

- హైదరాబాద్‌లో డ్రగ్స్ విక్రయాలపై పోలీసుల స్పెషల్ డ్రైవ్
- ఒకేసారి 8 మంది డ్రగ్ పెడ్లర్లను అరెస్ట్ చేసిన మాదాపూర్ ఎస్‌ఓటీ
- న్యూ ఇయర్ వేడుకలే లక్ష్యంగా బెంగళూరు నుంచి డ్రగ్స్ సరఫరా
- నిందితుల నుంచి హెరాయిన్, ఎండీఎంఏ, గంజాయి స్వాధీనం



వివరాలు 2లో..

# బంగాళాఖాతంలో రెండు అల్పపీడనాలు

## రెండు రోజుల్లో తుపాను ఏర్పడే అవకాశం

బంగాళాఖాతంలో నెలకొంటున్న పరిస్థితులు వాతావరణ నిపుణులను ఆశ్చర్యపరుస్తున్నాయి. ఒక అల్పపీడనం కొనసాగుతుండగానే.. మరోటి ఏర్పడే సూచనలు కనిపిస్తున్నాయి. ఈ రెండు అల్పపీడనాలూ మనుగడ కోసం పోటీ పడనున్నాయి. రాబోయే రోజుల్లో రెండూ కలిసిపోయే అవకాశముంది. మలక్కా జలసంధి సమీపంలో ప్రస్తుతం తీవ్ర అల్పపీడనం కొనసాగుతోంది. ఇది పశ్చిమ-వాయవ్య దిశగా కదులుతూ మంగళవారం నాటికి వాయుగుండంగా,

వివరాలు 2లో..




# భారత 53వ సీజేఐగా జస్టిస్ సూర్యకాంత్ ప్రమాణం

హైదరాబాద్: భారత 53వ ప్రధాన న్యాయమూర్తి (CJI)గా జస్టిస్ సూర్యకాంత్ ప్రమాణ స్వీకారం చేశారు. సోమవారం (నవంబర్ 24) రాష్ట్రపతి భవన్?లో ప్రెసిడెంట్ ద్రౌపది ముర్ము ఆయన చేత ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం జస్టిస్ సూర్యకాంత్ సీజేఐగా బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సీజేఐ బీఆర్ గవాయ్, ప్రధాని మోడీ, లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా, పలువురు కేంద్ర మంత్రులు, సుప్రీంకోర్టు సీనియర్ న్యాయమూర్తులు తదితరులు హాజరయ్యారు.

వివరాలు 2లో..





# హీ మ్యాన్ ఇక లేరు

## బాలీవుడ్ నటుడు ధర్మేంద్ర కన్నుమూత

- ఆయన నివాసం వద్దకు భారీగా భద్రత
- శోక సంద్రంలో మునిగిన సినీ పరిశ్రమ
- అత్యంత గోప్యంగా జుహూలో అంత్యక్రియలు!

వివరాలు 2లో..

# కూంబింగ్ ఆపేస్తే.. ఆయుధాలు వదిలేస్తాం

- ఆయుధాలు వదిలేయడానికి ఫిబ్రవరి వరకు సమయం కోరిన మావోయిస్టులు
- భద్రతా బలగాలు కూంబింగ్ ఆపరేషన్లు ఆపేయాలని డిమాండ్
- ఛత్తీస్ గఢ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర ముఖ్యమంత్రులను ఉద్దేశించి లేఖ

## మావోయిస్టుల బహిరంగ లేఖ.. ప్రభుత్వానికి కీలక విజ్ఞప్తి



వివరాలు 2లో..

# దిల్లీకి నోయిడా.. తెలంగాణకు కొడంగల్

- మొదటి పేజి తరువాయి

చేశాం. అంబానీ-అదానీలతో పోటీపడేలా సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నాం. హైదరాబాద్‌లోని శిల్పారామంలో రూ.వందల కోట్ల విలువైన 3 ఎకరాల్లో మహిళలు తయారు చేసిన ఉత్పత్తుల మార్కెటింగ్ కోసం స్టాళ్లు ఏర్పాటు చేశాం. అంతర్జాతీయ మార్కెట్‌లో ఉత్పత్తులు విక్రయించేందుకు అమెజాన్‌తో సంప్రదింపులు చేస్తున్నాం.

కొడంగల్‌లో నిర్వహించిన సభలో సీఎం రేవంత్‌రెడ్డి. చిత్రంలో గుర్నాథ్‌రెడ్డి, మనోహర్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, సత్యగౌర చంద్రహాస ప్రభు, దామోదర్ రాజనర్సింహ, వాకిటి శ్రీహరి, రామ్మోహన్‌రెడ్డి, ఒబేదుల్లా కొత్వాల్

**16 నెలల్లో విద్యా హబ్‌గా..**

2034 కల్లా కొడంగల్ నియోజకవర్గాన్ని అభివృద్ధిలో రాష్ట్రానికి నమూనాగా మారుస్తాం. వచ్చే 16 నెలల్లో కొడంగల్‌ను అంతర్జాతీయ స్థాయి విద్యా హబ్‌గా మార్చాలని ప్రయత్నాలు చేస్తున్నాం. రాష్ట్రం నలుమూలల నుంచి చదువుల కోసం ఇక్కడికే వచ్చేలా చేస్తాం. ఇంజినీరింగ్, నర్సింగ్ కళాశాలలను ఏర్పాటు చేశాం. మెడికల్, వెటర్నరీ, వ్యవసాయ, పారామెడికల్, ఏటీసీలతో పాటు జూనియర్, డిగ్రీ కాలేజీలకు భవనాలను మంజూరు చేశాం. రాష్ట్రంలో నెలకొల్పబోయే సైనిక్ స్కూల్‌ను తీసుకొచ్చాం. కొడంగల్ ప్రజల 70 ఏళ్ల నాటి కల నెరవేరబోతోంది. మరో 9 నెలల్లో రైల్వే లైన్ పనులు ప్రారంభం కాబోతున్నాయి. దేశ తొలి ప్రధాని నెహ్రూ ఆధ్వర్యంలో ఎన్నో ప్రాజెక్టులు, విద్యాసంస్థలు కొలువుదీరాయి. అదే స్ఫూర్తితో విద్య, నీటిపారుదలకు ప్రాధాన్యమిస్తున్నాం. మూడేళ్లలో కొడంగల్-నారాయణపేట-మక్తల్ ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేసి... కొడంగల్ ప్రాంత భూములను కృష్ణా జలాలతో తడుపుతాం. దీనికి 95 శాతం రైతులు స్వచ్ఛందంగా ముందుకొచ్చి భూములు ఇచ్చారు. ఏ విద్యార్థీ ఆకలితో బాధపడకూడదన్న ఉద్దేశంతో అక్షయ పాత్ర ఆధ్వర్యంలో కొడంగల్ నియోజకవర్గంలోని 312 పాఠశాలల్లో 28 వేల మంది విద్యార్థులకు అల్పాహారం అందిస్తున్నాం. మధ్యాహ్న భోజనం కూడా అందించేందుకు వంటశాల నిర్మిస్తున్నాం" అని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు.

వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ మార్పు రావాలంటే ఆడపిల్లలు చదువుకోవాలని... అప్పుడే తల్లిగా, భార్యగా, చెల్లిగా, బిడ్డగా, కోడలిగా కుటుంబాన్ని సమర్థంగా నడుపుతారని చెప్పారు. పశుసంవర్ధక, మత్స్యశాఖ మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ.. రూ.4,500 కోట్లతో గంగమ్మను ఇక్కడికి తరలించేందుకు సీఎం కొడంగల్ ఎత్తిపోతల పథకాన్ని చేపడుతున్నారని అన్నారు. కార్యక్రమంలో హరేకృష్ణ మూవ్‌మెంట్- హైదరాబాద్ అధ్యక్షుడు సత్యగౌర చంద్రహాస ప్రభు, పరిగి, తాండూరు ఎమ్మెల్యేలు రామ్మోహన్‌రెడ్డి, మనోహర్‌రెడ్డి, పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ గుర్నాథ్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కొడంగల్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి తిరుపతిరెడ్డి, మైనార్టీ ఫైనాన్స్ కమిషన్ ఛైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, వికారాబాద్, నారాయణపేట కలెక్టర్లు ప్రతీక్ జైన్, సిక్తా పట్నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీకి వేళాయె

- మొదటి పేజి తరువాయి

రిజర్వేషన్లకు ఎంపిక చేసిన స్థానాలను ఇందులో వెల్లడించారు. వీటని క్రోడీకరించి పంచాయతీరాజ్‌శాఖ పూర్తిస్థాయి నివేదికను ఎన్నికల సంఘానికి సోమవారం సాయంత్రం అందజేసింది. జిల్లాల్లోని పంచాయతీలు, వార్డుల వారీగా ఓటర్ల జాబితాను కూడా సమర్పించింది.

**నేడు ఎన్నికల పిటిషన్లపై విచారణ**

స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన పిటిషన్లపై మంగళవారం హైకోర్టులో విచారణ జరగనుంది. వాస్తవానికి సోమవారమే విచారణ జరగాల్సి ఉండగా.. మంగళవారానికి వాయిదా పడింది. పాత రిజర్వేషన్లతో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉన్నామని హైకోర్టుకు వెల్లడించేందుకు రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ ఇప్పటికే రాష్ట్ర అడ్వొకేట్ జనరల్‌కు నివేదిక సమర్పించింది. మంగళవారం జరిగే మంత్రిమండలి సమావేశంలో చర్చించి పంచాయతీ ఎన్నికల తేదీలను ఖరారు చేయాలని యోచిస్తోంది. ఇప్పటికే మూడు దశల్లో ఎన్నికల నిర్వహణకు ఎన్నికల సంఘం ప్రతిపాదనలు సమర్పించగా.. వాటిని ప్రభుత్వం పరిశీలించింది. మరోవైపు మంగళవారం వడ్డీలేని రుణాల చెక్కుల పంపిణీని రాష్ట్ర గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్‌శాఖలు చేపట్టనున్నాయి. ఈ నేపథ్యంలో ఆరోజు ఎన్నికల నోటిఫికేషన్ జారీ అయ్యే అవకాశాలున్నప్పటికీ. హైకోర్టు ఆదేశాలు, రాష్ట్ర మంత్రిమండలి నిర్ణయాలను పరిగణనలోకి తీసుకొని బుధవారం లేదా గురువారం ఎన్నికల నోటిఫికేషన్ విడుదలయ్యే అవకాశాలున్నట్లు తెలుస్తోంది.

# బంగాళాఖాతంలో రెండు అల్పపీడనాలు

మొదటి పేజీ తరువాయి

గురువారంలోగా తుపానుగా బలపడుతుందని భారత వాతావరణ విభాగం అంచనా వేస్తోంది. ఇది తుపానుగా బలపడేందుకు పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. తదుపరి కదలికలపై మరింత స్పష్టత రావాల్సి ఉంది. గత గణాంకాల ప్రకారం.. నవంబరులో ఏర్పడే తుపాన్లు చాలావరకు పశ్చిమబెంగాల్, బంగ్లాదేశ్ వైపు వెళుతుంటాయి. కొన్ని మాత్రం ఏపీ, తమిళనాడు తీరాలను తాకాయి. సాధారణంగా అల్పపీడనం ఏర్పడ్డాక దాని గమనంపై దాదాపు స్పష్టత వస్తుంది. ఇప్పటివరకు దీనిపై సరైన స్పష్టత లేదని, తుపానుగా బలపడిన తర్వాతే దీని దిశ, గమనం, తీరాన్ని తాకే కేంద్రంపై అంచనాకు రాగలమని నిపుణులు తెలిపారు.

**29 తర్వాత భారీ వర్షాలు**

కొమొరిన్ ప్రాంతంలో ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది. దీని ప్రభావంతో మంగళవారం నైరుతి బంగాళాఖాతంలో

కొమొరిన్, శ్రీలంక పరిసరాల్లో అల్పపీడనం ఏర్పడే అవకాశముందని ఐఎండీ తెలిపింది. తర్వాత ఇది మరింత బలపడుతుందని అంచనా వేస్తోంది. వీటి ప్రభావంతో మంగళ, బుధవారాల్లో కేరళ, తమిళనాడు రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురవొచ్చని ఐఎండీ తెలిపింది. 29న రాయలసీమ, దక్షిణ కోస్తా జిల్లాల్లో భారీ వర్షాలు, 30న బాపట్ల, ప్రకాశం, శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు, వైఎస్సార్ కడప, అన్నమయ్య, తిరుపతి, చిత్తూరు జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేస్తోంది. సముద్రం అలజడిగా మారనున్న నేపథ్యంలో గురు, శుక్రవారాల్లో మత్స్యకారులు వేటకు వెళ్లరాదని సూచించింది. ఇప్పటికే వెళ్లిన మత్స్యకారులు గురువారం లోగా ఒడ్డుకు చేరుకోవాలని విజ్ఞప్తి చేసింది.

మలక్కా జలసంధి సమీపంలో కొనసాగుతున్న తీవ్ర అల్పపీడనం.. వాయుగుండంగా బలపడుతుందని, ఈ నెల 30 నాటికి బలహీనడపతుందని పలు వాతావరణ నమూనాలు అంచనా వేస్తున్నాయి. కొమొరిన్ ప్రాంతంలో ఏర్పడనున్న అల్పపీడనం తర్వాత బలపడుతుందని, డిసెంబరు 1 నాటికి తమిళనాడు, దక్షిణ కోస్తా మధ్యలో తీరం దాటుతుందని సూచిస్తున్నాయి.

# పటాన్‌చెరు ఎమ్మెల్యే సోదరుడి రూ.80 కోట్ల ఆస్తులను అటాచ్ చేసిన ఈడీ

హైదరాబాద్ నగర పరిధిలోని పటాన్‌చెరు శాసనసభ్యుడు గూడెం మహిపాల్ రెడ్డి సోదరుడు మధుసూదన్ రెడ్డికి చెందిన ఆస్తులను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అటాచ్ చేసింది. సుమారు రూ.80 కోట్ల విలువైన ఆస్తులను ఈడీ అటాచ్ చేసినట్లు సమాచారం. మధుసూదన్ రెడ్డి తన సంతోష్ శాండ్ అండ్ గ్రానైట్ వ్యాపారాల ద్వారా భారీగా అక్రమాలకు పాల్పడ్డారనే ఆరోపణలు ఉన్నాయి. ఈ కంపెనీ సుమారు రూ.300 కోట్లకు పైగా అక్రమ మైనింగ్‌కు పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయి. అంతేకాకుండా, ఈ కంపెనీలు ప్రభుత్వానికి రూ.39 కోట్ల రాయల్టీ కూడా చెల్లించలేదని ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలో పటాన్‌చెరు పోలీసులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈడీ దర్యాప్తు చేపట్టింది. దర్యాప్తులో భాగంగా గత సంవత్సరం గూడెం మహిపాల్ రెడ్డి ఇల్లు, కార్యాలయాల్లో ఈడీ సోదాలు నిర్వహించి పలు కీలక ఆస్తి పత్రాలను స్వాధీనం చేసుకుంది. ఆ ఆస్తి పత్రాలు వివిధ వ్యక్తుల పేర్ల మీద ఉన్నప్పటికీ, వాటి అసలు యజమాని మధుసూదన్ రెడ్డి అని ఈడీ వెల్లడించింది. ఈ క్రమంలోనే తాజాగా, గూడెం మధుసూదన్ రెడ్డి ఆస్తులను ఈడీ అటాచ్ చేసింది.

# హైదరాబాద్‌లో డ్రగ్స్ ముఠాలపై ఎస్‌ఓటీ ఉక్కుపాదం

హైదరాబాద్‌లో నూతన సంవత్సర వేడుకలను లక్ష్యంగా చేసుకుని డ్రగ్స్ విక్రయించేందుకు యత్నిస్తున్న ముఠాలపై మాదాపూర్ ఎస్ఓటీ పోలీసులు దాడులు చేశారు. ఒకేసారి మూడు పోలీస్‌స్టేషన్ల పరిధిలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి, 8 మంది డ్రగ్స్ పెడ్లర్లను అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి భారీగా హెరాయిన్, ఎండీఎంఏ, గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.వివరాల్లోకి వెళితే... చందానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని గోపినగర్ వద్ద బస్సులో డ్రగ్స్ తరలిస్తున్న ముఠాను పక్కా సమాచారంతో పట్టుకున్నారు. బెంగళూరు నుంచి న్యూ ఇయర్ ఈవెంట్ల కోసం డ్రగ్స్ తీసుకువస్తున్న ముగ్గురు సభ్యుల ముఠాను అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి 15 గ్రాముల ఎండీఎంఏ, మూడు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై చందానగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.అలాగే నార్సింగి పోలీస్‌స్టేషన్ పరిధిలో 4.5 గ్రాముల హెరాయిన్ అమ్ముతున్న ఇద్దరిని అరెస్ట్ చేశారు. మరోవైపు, కొల్లూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిపిన దాడిలో 42 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకుని ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు. ఈ దాడులపై సంబంధిత పోలీస్‌స్టేషన్లలో కేసులు నమోదు చేసి, నిందితులను విచారిస్తున్నట్లు అధికారులు తెలిపారు.

# పుచ్చ లేచిపోద్ది

- మొదటి పేజి తరువాయి

మరోసారి ఇలా పిచ్చిగా మాట్లాడితే "పుచ్చ లేచిపోతుంది" అని ఘాటుగా హెచ్చరించారు. తండ్రి వయసు వారన్న గౌరవంతో ఇన్నాళ్లు మౌనంగా ఉన్నానని, ఇకపై సహించేది లేదని స్పష్టం చేశారు.

'జాగృతి జనం బాట' కార్యక్రమంలో భాగంగా వనపర్తిలో మీడియాతో మాట్లాడిన కవిత, నిరంజన్ రెడ్డిపై సంచలన అవినీతి ఆరోపణలు చేశారు. ఒక్కసారి మంత్రి అయిన నిరంజన్ రెడ్డి మూడు ఫామ్‌హౌస్‌లు ఎలా కట్టుకున్నారని ప్రశ్నించారు. అందులో అసైన్డ్ భూములు కూడా ఉన్నాయని ఆరోపించారు. కృష్ణా నది కాలువ సైతం ఆయన ఫామ్‌హౌస్ నుంచే వెళ్లేలా మళ్లించు కున్నారని స్థానికులు చెబుతున్నారని అన్నారు.ఈ అవినీతి వ్యవహారాలు కేసీఆర్‌కు తెలియవా? లేక హరీశ్ రావు అడ్డుపడి కేసీఆర్ దృష్టికి వెళ్లకుండా కాపాడారా? అని కవిత నిలదీశారు. నిరంజన్ రెడ్డి అవినీతిపై ఇక్కడి చిన్న పిల్లాడిని అడిగినా చెబుతారని, మీడియా ముఖంగా ఈ విషయాన్ని కేసీఆర్ దృష్టికి తీసుకెళుతున్నానని తెలిపారు.అదే సమయంలో, నిరంజన్ రెడ్డి అవినీతిపై ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని కవిత ప్రశ్నించారు. హరీశ్ రావుకు సన్నిహితుడు కావడం వల్లే కాంగ్రెస్ ప్రభుత్వం ఆయనను కాపాడుతోందని తాను బలంగా నమ్ముతున్నానని చెప్పారు. బీఆర్ఎస్‌తో తనకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేసిన కవిత, ఆ పార్టీలో ఉద్యమకారులు ఉండలేక సతమతమవుతున్నారని వ్యాఖ్యానించారు.

# భారత 53వ సీజేఐగా జస్టిస్ సూర్యకాంత్ ప్రమాణం

మొదటి పేజీ తరువాయి

జస్టిస్ బీఆర్ గవాయ్ ఆదివారం (నవంబర్ 23) సాయంత్రం సీజేఐగా పదవీ విరమణ చేసిన విషయం తెలిసిందే. గవాయ్ స్థానంలో జస్టిస్ సూర్యకాంత్2025, అక్టోబర్ 30న సీజేఐగా నియమితులయ్యారు. ఆయన ఈ పదవిలో 15 నెలలపాటు కొనసాగనున్నారు. 2027 ఫిబ్రవరి 9న ఆయన రిటైర్ కానున్నారు.

జస్టిస్ సూర్యకాంత్ హర్యానాలోని హిసార్ జిల్లాలో 1962 ఫిబ్రవరి 10న ఓ మధ్యతరగతి కుటుంబంలో జన్మించారు. హిసార్?లో 1984లో లాయర్?గా ప్రాక్టీస్ మొదలుపెట్టిన ఆయన అంచెలంచెలుగా సీజేఐ స్థాయికి ఎదిగారు. సుప్రీంకోర్టు జడ్జిగా తన కెరీర్?లో ఆయన చరిత్రాత్మకమైన తీర్పులు ఇచ్చారు. ఆర్టికల్ 370 రద్దు తీర్పును ఇచ్చిన రాజ్యాంగ ధర్మాసనంలో జస్టిస్ సూర్యకాంత్?సభ్యుడిగా ఉన్నారు.

# మావోయిస్టుల బహిరంగ లేఖ.. ప్రభుత్వానికి కీలక విజ్ఞప్తి

మావోయిస్టులపై సీరియస్ గా దృష్టి పెట్టిన కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్ చేపట్టిన విషయం తెలిసిం దే. వచ్చే ఏడాది మార్చిలో గా మావోయి స్టులను ఏరివేయాలని ప్రభుత్వం పట్టుదలతో ఉంది. ఇందులో భాగంగా భద్రతా బలగాలతో కూంబింగ్ ఆపరేషన్లు నిర్వహిస్తూ మావోయిస్టులకు లొంగిపోవాలని సూచించింది. ఇటీవల జరిగిన పలు ఎన్ కౌంటర్లలో మావోయిస్టు కీలక

నేతలు మరణించిన విషయం తెలిసిందే. పలువురు మావోయిస్టులు ఆయుధాలు వదిలిపెట్టి ప్రభుత్వానికి లొంగిపోతున్నారు. ఈ క్రమంలో తాజాగా మావోయిస్టులు ఓ బహిరంగ లేఖను విడుదల చేశారు. ఆయుధాలు వదిలిపెట్టి లొంగిపోవాలన్న ప్రభుత్వ సూచనపై ఈ లేఖలో సానుకూలంగా స్పందించారు. అయితే, ఆయుధాలు వదిలేందుకు తమకు కొంత సమయం కావాలని, వచ్చే ఏడాది ఫిబ్రవరి వరకు సమయం ఇస్తే లొంగిపోతామని పేర్కొన్నారు. అప్పటి వరకు కూంబింగ్ ఆపరేషన్లను ఆపేయాలని, అడవులను జల్లెడ పడుతున్న భద్రతా బలగాలను వెనక్కి పిలిపించాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా ఛత్తీస్ గఢ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్రలో కూంబింగ్ ఆపరేషన్లు వెంటనే నిలిపివేయాలని ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రులకు మావోయిస్టులు తమ లేఖలో విజ్ఞప్తి చేశారు. కూంబింగ్ ఆపరేషన్ నిలిపివేస్తే ఆయుధాలను వదిలే తేదీని ప్రకటిస్తామని తెలిపారు. ఈమేరకు మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఛత్తీస్ గఢ్(ఎంఎంసీ) స్పెషల్ జోనల్ కమిటీ అధికార ప్రతినిధి అనంత్ పేరిట బహిరంగ లేఖ విడుదలైంది.

**లేఖలో ఏముందంటే..**

"ప్రస్తుత పరిస్థితుల్లో సాయుధ పోరాటాన్ని తాత్కాలికంగా నిలిపివేయాలని మా పార్టీ కేంద్ర కమిటీ, పొలిట్ బ్యూరో సభ్యుడు కామ్రేడ్ సోను దాదా నిర్ణయించారు. ఈ నిర్ణయాన్ని సమర్థిస్తూ ఎంఎంసీ స్పెషల్ జోనల్ కమిటీ ఆయుధాలను వదిలి వేయాలని భావిస్తోంది. అయితే, ఇందుకు ఫిబ్రవరి 15 వరకు సమయం కావాలి. ఈమేరకు గడువు ఇవ్వాలని ఛత్తీస్ గఢ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేస్తున్నాం. ఇంత సమయం అడిగేందుకు ఇతర ఉద్దేశాలేమీ లేవు. ఆయుధాలను వదిలి పెట్టాలన్న నిర్ణయంపై సహచరులను సంప్రదించి అందరి ఆమోదం పొందేందుకు సమయం పడుతుంది. కమ్యూనికేట్ చేసేందుకు మాకు వేరే సులభ మార్గాలు లేనందున ఈ వ్యవధిని కోరుతున్నాం. ఈ సమయంలో పీఎల్జీఏ వారోత్సవాన్ని నిర్వహించండం సహా అన్ని కార్యకలాపాలను ఆపేస్తాం. అదే సమయంలో కూంబింగ్ ఆపరేషన్లను ఆపేయాలని ప్రభుత్వాలను కోరుతున్నాం" అని మావోయిస్టులు తమ లేఖలో పేర్కొన్నారు.

## ఇక సెలవు

బాలీవుడ్ 'హీ-మ్యాన్'గా కోట్లాది మంది అభిమానుల గుండెల్లో నిలిచిపోయిన దిగ్గజ నటుడు ధర్మేంద్ర అంత్యక్రియలు ముంబైలో ముగిశాయి. పవన్ హన్స్ శ్మశానవాటికలో ఆయన కుటుంబ సభ్యులు, సినీ పరిశ్రమ ప్రముఖుల అశ్రునయనాల మధ్య అంతిమ సంస్కారాలు జరిగాయి. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన, సోమవారం ఉదయం 89 ఏళ్ల వయసులో తుది శ్వాస విడిచారు. ఆయన మరణవార్తతో భారత సినీ పరిశ్రమ శోకసంద్రంలో మునిగిపోయింది.ధర్మేంద్రకు తుది వీడ్కోలు పలికేందుకు బాలీవుడ్ పరిశ్రమ కదిలివచ్చింది. అమితాబ్ బచ్చన్, ఆయన కుమారుడు అభిషేక్ బచ్చన్, ఆమిర్ ఖాన్ సహా పలువురు సీనియర్, జూనియర్ నటీనటులు, దర్శకులు, నిర్మాతలు శ్మశానవాటికకు చేరుకుని ఆయన పార్థివ దేహానికి నివాళులర్పించారు. ఆరు దశాబ్దాల పాటు వెండితెరపై తనదైన ముద్ర వేసిన సహచర నటుడిని కోల్పోవడంతో వారంతా తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు.ఈ నెల ఆరంభంలో ధర్మేంద్ర ముంబైలోని బ్రీచ్ క్యాండీ ఆసుపత్రిలో చేరి, నవంబర్ 12న డిశ్చార్జ్ అయ్యారు. అప్పటి నుంచి ఆయన ఆరోగ్యం నిలకడగానే ఉన్నప్పటికీ, తిరిగి విషమించడంతో కన్నుమూసినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.ఇదిలా ఉండగా, ఆయన మరణించిన రోజే ఒక భావోద్వేగభరితమైన

యాదృచ్ఛిక సంఘటన చోటుచేసుకుంది. ఆయన నటించిన చివరి చిత్రాలలో ఒకటైన 'ఇక్కిస్' ఫస్ట్ లుక్ పోస్టర్‌ను చిత్రబృందం సోమవారం విడుదల చేసింది. డిసెంబర్‌లో థియేటర్లలోకి రానున్న ఈ యుద్ధ నేపథ్య చిత్రం, వెండితెరపై ఆయన చివరి ప్రదర్శనలలో ఒకటిగా నిలిచిపోనుంది. ఈ పోస్టర్ విడుదల అభిమానులను మరింత శోకసంద్రంలోకి నెట్టివేసింది.ధర్మేంద్ర తన ఆరు దశాబ్దాల సుదీర్ఘ సినీ ప్రయాణంలో లెక్కలేనన్ని మరపురాని పాత్రలతో ప్రేక్షకులను అలరించారు. ఆయన మరణం భారత సినీ పరిశ్రమకు తీరని లోటు. ఆయన నటన, వారసత్వం తరతరాలుగా ప్రేక్షకుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయి.

# అమ్మకు చెప్పలేని పని జీవితంలో ఎప్పుడూ చేయకూడదు

మొదటి పేజీ తరువాయి

ప్రపంచంలో అమ్మ మాత్రమేనని, అలాంటి తల్లిని ప్రతి ఒక్కరూ గౌరవించడం నేర్చుకోవాలని ఆయన ఉద్బోధించారు.విజయవాడలోని తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 'విలువల విద్యాసదస్సు'కు చాగంటి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. కుటుంబ వ్యవస్థ నుంచే నైతిక విలువలు ప్రారంభమవుతాయని, ఈ విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు తనకు గుర్తుచేశారని ఆయన తెలిపారు. "నైతికత కుటుంబంలోనే మొదలవ్వాలి. తల్లిదండ్రుల మాట వినడం, తోబుట్టువులను ప్రేమించడం అలవడితే, సమాజాన్ని ప్రేమించడం వాటంతట అవే వస్తాయి. అందుకే కుటుంబ విలువల గురించి ప్రవచించాలని సీఎం గారు సూచించారు" అని చాగంటి వివరించారు.కుటుంబం భగవంతుడిచ్చిన గొప్ప వరమని, అందులో తల్లి స్థానం అత్యంత ఉన్నతమైనదని ఆయన అన్నారు. "తల్లి కడుపులో బిడ్డను మోసి, కని, పాలిచ్చి పెంచుతుంది. ఆ త్యాగం, ప్రేమ మరే ప్రాణిలోనూ సాటిరావు. అందుకే ఆదిశంకరాచార్యులు సైతం అమ్మ గొప్పదనాన్ని కీర్తించారు. ఏపీజే అబ్దుల్ కలాం, ప్రధాని నరేంద్ర మోదీ వంటి ఎందరో మహనీయులు తమ జీవితంలో అమ్మ పాత్రను గొప్పగా వర్ణించారు. పాఠశాలకు వచ్చే ముందు అమ్మకు నమస్కరించి రండి" అని విద్యార్థులకు సూచించారు.తన తల్లి అమ్మణ్ణమ్మ గారి నుంచే కష్టపడి పనిచేసే గుణాన్ని నేర్చుకున్నానని, ఆ స్ఫూర్తే తన జీవితానికి దిశానిర్దేశం చేసిందని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పిన విషయాన్ని చాగంటి గుర్తుచేశారు. తల్లిదండ్రులను దైవంతో సమానంగా చూడాలని, వారి మాట వింటే సగం నైతిక విలువలు అలవడినట్లేనని అన్నారు. తండ్రి తన పిల్లల భవిష్యత్తు కోసం అహరహం శ్రమిస్తారని, అబ్రహం లింకన్ వంటి గొప్ప వ్యక్తులు తమ తండ్రిని స్మరించుకున్నారని తెలిపారు. అదేవిధంగా, తోబుట్టువులను ప్రేమించాలని, ప్రముఖ క్రికెటర్ సచిన్ టెండూల్కర్ తన సోదరుడి సహకారాన్ని ఎన్నోసార్లు గుర్తుచేసుకున్నారని ఉదహరించారు. తల్లిదండ్రుల తర్వాత విద్యార్థుల ఉన్నతిని మనస్ఫూర్తిగా కోరుకునే వ్యక్తి గురువేనని అన్నారు. విద్య కేవలం పాఠ్యాంశాలకే పరిమితం కాకుండా, సమాజాన్ని ఉద్ధరించే సాధనంగా మారినప్పుడే దానికి సార్థకత చేకూరుతుందని చాగంటి కోటేశ్వరరావు గారు తన ప్రసంగాన్ని ముగించారు.

## ఆపరేషన్ సిందూర్‌లో కృష్ణుడి సందేశాన్నే అనుసరించాం

మొదటి పేజీ తరువాయి

విదేశీ వ్యవహారాల శాఖల ఆధ్వర్యంలో సోమవారం హరియాణాలోని కురుక్షేత్రలో జరిగిన '10వ అంతర్జాతీయ భగవద్గీత సదస్సు'లో ఆయన ప్రసంగించారు.

మరపురాని రీతిలో బుద్ధి చెప్పాం

"పహల్గాం ఘటన.. శాంతికాముక భారత్‌కు సవాల్ విసిరింది. హుందాతనం మన బలహీనత అని ఉగ్రవాదులు, వారి పోషకులు భావించారు. రణక్షేత్రంలో ధర్మ పరిరక్షణ చేయాలని చెప్పే గీతాసారం మనకు స్ఫూర్తి అని వారు విస్మరించారు. ఆపరేషన్ సిందూర్ అనే ధర్మబద్ధ చర్య ద్వారా మన బలగాలు ఇచ్చిన సమాధానాన్ని ఉగ్రవాదులు ఈరోజుకీ మరిచిపోలేకపోతున్నారు. మనంతట మనం యుద్ధాలు కోరుకోకపోయినా మన జోలికి ఎవరైనా వస్తే తాటతీస్తామే గానీ పారిపోబోమని ప్రపంచానికి చాటాం. ఇది సైనిక చర్య మాత్రమే కాదు.. మన స్వావలంబనకు, ఆత్మగౌరవానికి ప్రతీక" అని మంత్రి వివరించారు. అర్జునుడికి కర్మయోగ గురించి శాశ్వత సందేశాన్ని కురుక్షేత్ర నుంచే కృష్ణుడు ఇచ్చారని, భౌగోళిక సరిహద్దులకు అతీతంగా ఇది అందరికీ వర్తిస్తుందని చెప్పారు. అర్జునుడికి మార్గనిర్దేశం చేయడానికే కాకుండా మానవాళి ఉమ్మడి చైతన్యాన్ని మేల్కొలపడానికి గీతాసారం దోహదపడుతుందని రాజ్‌నాథ్ వివరించారు. నైరాశ్యం నెలకొన్నప్పుడు ఇదొక కాంతిరేఖలా నిలుస్తుందన్నారు.

## ధర్మసాగర్‌లో లెట్స్ ఎన్రిచ్ అవర్ ఆంగ్లం రెండు రోజుల శిక్షణ కార్యక్రమం ప్రారంభం



**సి.కే న్యూస్ నవంబర్ 24 సోమవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్:** ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల ఆంగ్ల ఆంగ్ల బోధన సామర్థ్యాలను పెంపొందించే లక్ష్యంతో "లెట్స్ ఎన్రిచ్ అవర్ ఇంగ్లిష్" పేరుతో రెండు రోజుల సామర్థ్య వృద్ధి శిక్షణా కార్యక్రమం నేడు ధర్మసాగర్ బాయ్స్ పాఠశాలలో ప్రారంభమైంది.

ఈ కార్యక్రమం ప్రాథమిక ఇంగ్లిష్ ఉపాధ్యాయుల బోధనా నైపుణ్యాలను మరింత బలోపేతం చేయడాన్ని లక్ష్యంగా పెట్టుకుంది.

కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల విద్యా అధికారి డాక్టర్ రామ్‌ధన్ ఈ శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన డాక్టర్ రామ్‌ధన్, 21వ శతాబ్దం విద్యార్థుల అభ్యాస అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఉపాధ్యాయులు సమర్థవంతమైన ఇంగ్లిష్ కమ్యూనికేషన్ నైపుణ్యాలను అలవరచుకోవడం ఎంత ముఖ్యమో ప్రస్తావించారు. ఈ వినూత్న ప్రయత్నాన్ని అభినందిస్తూ, పటిష్టమైన ఇంగ్లిష్ పునాది విద్యార్థుల ఆత్మవిశ్వాసం మరియు విద్యా ప్రగతికి ఎంతో దోహదం చేస్తుందని చెప్పారు.

కీ నోట్ అడ్రస్‌ను స్కూల్ కంప్లెక్స్ కోర్స్ కోఆర్డినేటర్ కె.బి. ధర్మ ప్రకాష్ తన ప్రసంగంలో పిల్లల కేంద్రిత, క్రియాత్మక-ఆధారిత, ఫోనిక్స్‌కు మద్దతుగా ఉండే బోధనా పద్ధతులను తరగతుల్లో అనుసరించాల్సిన అవసరాన్ని వివరించారు. ఉపాధ్యాయులు సృజనాత్మక పద్ధతులు, ఆనందభరితమైన అభ్యాస పరికరాలు, నిరంతర స్వీయోన్నతితో తరగతి గదులను సమృద్ధిగా మార్చాలని ప్రోత్సహించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మార్పు తీసుకురాగల 'మార్పు దాతలుగా' ఉపాధ్యాయుల పాత్ర ఎంతో విలువైనదని ఆయన హైలైట్ చేశారు.

ధర్మసాగర్ మండలంలోని ప్రాథమిక పాఠశాలల నుంచి 26 మంది ఉపాధ్యాయులు ఈ శిక్షణలో పాల్గొంటున్నారు. రెండు రోజులపాటు కొనసాగే ఈ కార్యక్రమంలో ఉచ్చారణ, పదసంపద అభివృద్ధి, చదవడంలో అవగాహన, వాడుకలో వ్యాకరణం, సమర్థవంతమైన తరగతి పరస్పర చర్య వంటి అంశాలపై ప్రత్యక్ష క్రియాకలాపాలు, ఉత్తమ పద్ధతుల పంచుకోవడం, ప్రదర్శనలు మరియు ప్రాక్టీస్ మాడ్యూల్స్ చోటుచేసుకోనున్నాయి.

ఈ కార్యక్రమాన్ని ధర్మసాగర్ స్కూల్ కంప్లెక్స్ పర్యవేక్షణలో, ఉపాధ్యాయులు రఘోత్తమ్ రెడ్డి, కవిత, రామకృష్ణ మరియు యాస్మీన్ జహాన్‌ల తో నిర్వహిస్తున్నారు.

## మిక్కిలినేని ప్రమీల రాణి గారికి నివాళులర్పించిన కాంగ్రెస్ జిల్లా నేత కొప్పుల చంద్రశేఖర్



**సికె న్యూస్ ప్రతినిధి, ఖమ్మం:** కాంగ్రెస్ నాయకులు మిక్కిలినేని నరేందర్ మాతృమూర్తి మిక్కిలినేని ప్రమీలారాణి గారు ఇటీవల మరణించగా.. సోమవారం ఖమ్మంలోని సీక్వెల్ రిసార్ట్స్ లో నిర్వహించిన ఆమె దశదిన కర్మకు కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ హాజరై.. ప్రమీలారాణి గారి చిత్రపటం వద్ద ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా 54వ డివిజన్ కార్పొరేటర్ మిక్కిలినేని మంజుల - నరేంద్ర దంపతులను, కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ నిరంజన్, తెలంగాణ ఉద్యమకారులు పద్మాచారి, కాంగ్రెస్ పార్టీ 60వ డివిజన్ అధ్యక్షులు వెంకటేశ్వరరావు, నాయకులు చారి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభకు ప్రోత్సాహం -మబ్రు హుస్సేన్ కు సన్మానం



**పలమనేరు, నవంబర్ 24, సీకే న్యూస్.**

ప్రతిభకు కొలమానం లేదు. ప్రతిభ చదువు రూపంలో ఉన్నా, స్పోర్ట్స్ రూపంలో ఉన్నా, ఎంటర్ ప్రిన్యూర్ రూపంలో ఉన్నా.... పలమనేరుకు పేరు తెచ్చే, ప్రతి ఒక్కరిని గుర్తిస్తాం..... వారిని సత్కరిస్తాం.

వివరాలు...

పలమనేర్ పట్టణంలోని, జడ్పీహెచ్ఎస్ ఉర్దూ పాఠశాల యందు, 9వ తరగతి చదువుతున్న, ఎస్ మబ్రు హుస్సేన్ మదనపల్లెలో జరిగిన, రాష్ట్రస్థాయి ఫుట్బాల్ టోర్నమెంటులో... చిత్తూరు జిల్లా తరఫున, అండర్ 14 విభాగంలో సెలెక్ట్ అయ్యి ,మన పలమనేరుకు పేరు సంపాదించి పెట్టిన బబ్రు హుస్సేన్ ను...

ఈరోజు, పలమనేర్ సామాజిక సేవా కార్యకర్త మధుమోహన్రావు మరియు వారి మిత్రబృందం అబ్బాయికి శాలువా, మెమెంటో, ఫ్లవర్ బొకే, నగదు అందించి అబ్బాయిని ప్రోత్సహించడం జరిగింది . మధుమోహన్రావు మాట్లాడుతూ.... పలమనేరు పరిధిలో స్పోర్ట్స్ లో కానీ.... చదువులో కానీ.... ఉన్నతంగా రాణించిన వారికి, ఈ విధమైన చిరు సత్కారం చేయడం జరుగుతుందని, ఇప్పటికే ఇటువంటి సత్కారాలు ఎన్నో చేశామని, ఇకపై... కూడా ఇదే ఒరవడిని కొనసాగిస్తామని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.

బబ్రు హుస్సేన్ మాట్లాడుతూ... ఫిజికల్ డైరెక్టర్ షాజియా గారి ప్రోత్సాహంతో, ప్రతిరోజు ఉదయం 6 గంటలకే ప్రాక్టీస్కు వెళ్లి, కోచ్ త్రివిక్రమ్ గారి కోచింగ్తో... ఈ ఘనతను సాధించడం జరిగిందని అబ్బాయి తెలియజేశాడు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాబ్జు, మరియు పలమనేర్ ఫుట్బాల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సి.ఎస్ నవీన్ కుమార్ పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

సన్మానం పొందిన తర్వాత అబ్బాయి తల్లిదండ్రులైన ఆలియా బేగం, అబ్దుల్ కలీం ఆనందానికి అవధులు లేకుండా పోయింది.

కొసమెరుపు...

సన్మానం పొందిన తర్వాత అబ్బాయి కళ్ళలో ఆనంద భాష్పాలు జాలువారాయి..

# రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలుకి ఎంపికైన ప్రణతి.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్), నవంబర్ 24,** జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్న ప్రణతి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కిన్నెరసాని లో నిర్వహించిన ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలలో పాల్గొని రాష్ట్ర స్థాయి కి ఎంపికైంది. మండలస్థాయిలో ఎస్ జీఎఫ్ అండర్-14 బాలికల వాలీబాల్ పోటీలు ఆగస్టులో భద్రాచలంలో నిర్వహించారు. ఈ పోటీల్లో ఎంపికైన ప్రణతి ఇదే నెల చివరిలో భద్రాచలంలో జరిగిన జోనల్ స్థాయి పోటీల్లో ప్రతిభ చూపింది. ఈ ఏడాది సెప్టెంబరు నెలలో కొత్తగూడెంలో జరిగిన జిల్లాస్థాయి వాలీ బాల్ పోటీల్లో ఎంపికై సత్తా చాటింది. రాష్ట్ర స్థాయి లో ఎంపికైన ప్రణిత ని మండల విద్య శాఖధికారి టీ. రమ, పి. డి. సుజాత, పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.




## కార్మికుల భీమా పెంపు' గోడపత్రికను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్...



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),నవంబర్ 24,** జిల్లాలో కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టిన భీమా పెంపు వివరణలను ప్రజలకు చేరువ చేయడంలో భాగంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఐ డి ఓ సి కార్యాలయం లో 'కార్మికుల భీమా పెంపు' గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కార్మికుల భద్రతను బలోపేతం చేయడం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ముఖ్యంగా ప్రమాదాలు, అనారోగ్య పరిస్థితులు మరియు అనుకోని మరణాల సమయంలో కుటుంబాలకు ఆర్థిక రక్షణ కల్పించే దిశగా భీమా మొత్తం పెంపు ఒక చారిత్రాత్మక నిర్ణయమని పేర్కొన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం సమాజమరణ భీమాను రూ.1 లక్ష నుండి రూ.2 లక్షలకు, ప్రమాద మరణ భీమాను రూ.6 లక్షల నుండి రూ.10 లక్షలకు పెంచడం వల్ల రాష్ట్రవ్యాప్తంగా 16.50 లక్షల కార్మికులు లబ్ధి పొందనున్నారని వివరించారు.

భీమా ప్రయోజనాలు ప్రతి కార్మికుడికి అందుబాటు లో ఉండేందుకు కార్మిక శాఖ, బీమా సంస్థలు మరియు బోర్డులు సమన్వయంతో వేగంగా సేవలను అందించాలని అధికారులకు సూచించారు. భీమా క్లెయిమ్ విధానం, అవసరమైన పత్రాలు, అర్హతలు, టోల్‌ఫ్రీ నంబర్లు వంటి సమాచారాన్ని గ్రామ స్థాయి వరకు విస్తృతంగా చేరేందుకు ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని ఆయన ఆదేశించారు. కార్మిక కుటుంబాలు ఏ కష్టకాలంలోనైనా ఆర్థికంగా కూలిపోకుండా రక్షించేందుకు ఈ భీమా పథకాలు కీలక పాత్ర పోషిస్తాయని కలెక్టర్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో కార్మిక శాఖ అధికారి షర్ఫుద్దీన్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజారక్షణ దళంగా జనసేవాదళ్

- విపత్తులు, ఆపద సమయాల్లో ప్రజలకు అండగా జనసేవాదళ్'నిలుస్తుంది
- ఎల్డిఆర్ఎఫ్, ఆర్మీ తరహాలో యువతకు శిక్షణ
- ఖమ్మం సభకు జిల్లా నుంచి 3000మంది వాలిటీర్లు కవాతులో పాల్గొంటారు
- సిపిఐ భద్రాద్రి జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా
- రామవరం ఉత్సాహంగా జనసేవాదళ్ శిక్షణ ప్రారంభం



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్), నవంబర్ 25,** ప్రజల రక్షణ దళంగా యువతను సిద్ధం చేసేందుకు జిల్లా వ్యాపితంగా పది కేంద్రాల్లో వాలంటీర్ శిక్షణాతరగతులు నిర్వహించి శిక్షణ ఇస్తున్నామని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. రామవరం సాధన క్రీడా మైదానంలో ఏర్పాటుచేసిన కొత్తగూడెం టౌన్, చుంచుపల్లి, లక్ష్మీదేవిపల్లి మండలాల స్థాయి వాలంటీర్ జనసేవాదళ్ శిక్షణా తరగతులను సోమవారం అయన ప్రారంభించారు. శిక్షణాతరగతుల ప్రారంభం సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సాబీర్ పాషా మాట్లాడుతూ సిపిఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి చంద్ర రాజేశ్వరరావు ఆలోచన నుంచి పుట్టిందే జనసేవాదళ్ అని, విజయవాడ నగరంలో హెచ్చుమీరిన రౌడీ మూకలను అదుపు చేసి ప్రజలకు, ముఖ్యంగా మహిళలకు రక్షణ కల్పించేదుకు 'జనసేవాదళ్'కు అంకురార్పణ చేశారని, ఈ దళం రాష్ట్ర, జాతీయ స్థాయిలో విస్తరించి సేవాకార్యక్రమాల్లో పాల్గొంటోంది తెలిపారు. జనసేవాదళ్‌ను ప్రజల రక్షణకు అంకితం చేసే దళంగా మరింతగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. ప్రజలు ఆపదలో ఉన్న సందర్భాల్లో, విపత్తుల సమయంలో ముందుండి సహాయం చేసే విధంగా యువతకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామని చెప్పారు. ప్రతి గ్రామం, ప్రతి మండలంలో శిక్షణ పొందిన సభ్యులు ప్రజలకు అండగా నిలిచేలా సిద్ధం చేస్తున్నామని పేర్కొన్నారు. డిసెంబర్ 26న ఖమ్మంలో జరగనున్న సిపిఐ వందేళ్ల ఉత్సవాల సందర్భంగా భారీ బహిరంగ సభ, కవాతును విజయవంతం చేయడానికి భద్రాద్రి జిల్లాలోనుండి మూడు వేల మందిని జనసేవాదళ్ దళంగా తయారుచేస్తున్నామని తెలిపారు. ఈ శిక్షణలో క్రమశిక్షణ, సేవాభావం, విపత్తుల నిర్వహణ, ప్రజా భద్రత వంటి అంశాలను ముఖ్యంగా బోధిస్తున్నామని చెప్పారు. ఎల్డిఆర్ఎఫ్, మిలిటరీ, ఆర్మీ దళాల శైలిలోనే కఠినమైన శిక్షణా విధానాన్ని అమలు చేస్తున్నట్టు వెల్లడించారు. పార్టీ కార్యక్రమాలు, బహిరంగ సభలు, శాంతి భద్రతల నిర్వహణ కూడా జనసేవాదళ్ బాధ్యతలేనని ఆయన గుర్తుచేశారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, కందుల భాస్కర్, ఎస్ కె ఫహీమ్, జిల్లా సమితి సభ్యులు భూక్య శ్రీనివాస్, మునిగడప వెంకటేశ్వర్లు, కె రత్నకుమారి, యాంద్ర మహేష్, మునిగడప పద్మ, మంద నిర్మల తదితరులు పాల్గొన్నారు. జాతీయ స్థాయి శిక్షకులు మురళి, జిల్లా శిక్షకులు భూక్యా శ్రీనివాస్ శిక్షణా తరగతులు నిర్వహించారు.

## దళారీల బారిన పడకుండా రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



- పాల్వంచ సొసైటీ చైర్మన్, రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల
- పాల్వంచ-పేట చెరువు దాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన కొత్వాల ...

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ పాల్వంచ ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 24,**

రైతులు దళారీల బారిన పడకుండా సొసైటీ ద్వారా ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం అమ్మి ప్రభుత్వ మద్దతు ధరను పొందాలని పాల్వంచ సొసైటీ అధ్యక్షులు,రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. సోమవారం పాల్వంచ మున్సిపాలిటీ పరిధి శివారు గ్రామమైన పేటచెరువు గ్రామంలో సొసైటీ ద్వారా ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాన్ని కొత్వాల ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యానికి క్వింటాకు ఏ గ్రేడు 2389 రూ// సాధారణ ధాన్యం 2369 రూ// మద్దతు ధర ఇస్తున్న దన్నారు తెలంగాణ ప్రభుత్వం సన్నధాన్యానికి క్వింటాకు 500 రూ// బోనస్ ఇస్తున్నదని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కొత్వాల కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ కాంపెల్లి కనకేష్,డైరెక్టర్లు కనగాల నారాయణరావు,జరబన సీతారాం బాబు,సీఈవో ప్రసాద్, రైతులు కొండం వెంకన్న,లోగాని రామారావు,వజీర్,వాడే రాములు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా దేవి ప్రసన్న శుభాకాంక్షలు తెలిపిన మార్కెట్ వినోద్...



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ భద్రాచలం ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 24,** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షురాలిగా బాధ్యతలు స్వీకరించిన తోట దేవి ప్రసన్నకు భద్రాచలం కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు మార్కెట్ వినోద్ శుభాకాంక్షలు తెలిపారు. కొత్తగూడెంలో సోమవారం ఆమె నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.పార్టీ అభివృద్ధికి నిరంతరం కష్టపడిన నాయకులను గుర్తించి, కీలక స్థానాన్ని ఇవ్వడం పార్టీ ఎదుగుదలకు సూచిక అని అభిప్రాయపడ్డారు.

జిల్లాలో మహిళా నాయకత్వానికి ఇది ప్రోత్సాహకర పరిణామమని, గ్రామీణ స్థాయి వరకు పార్టీ బలోపేతానికి దేవి ప్రసన్న నాయకత్వం తోడ్పడుతుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో భద్రాచలంలోని యువకులు, స్థానిక కాంగ్రెస్ నేతలు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రేపల్లెవాడ గ్రామంలో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మడిపల్లి భాస్కర్ గౌడ్....



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** ముఖ్యమంత్రి ఏనుగుల రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క, ఆదేశాల మేరకు. రేపల్లెవాడ గ్రామంలో 18 ఏళ్ల దాటిన ప్రతి అక్క చెల్లెళ్లకు, ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని, మండల కాంగ్రెస్ నాయకులు నిర్వహించారు ఈ సందర్భంగా, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మడిపల్లి భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ...

స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా, రాష్ట్రవ్యాప్తంగా సుమారు కోటి మంది మహిళలకు చీరలు పంపండి ప్రారంభించినట్లు తెలిపారు...

ప్రజా ప్రభుత్వం రాగానే మహిళల అభివృద్ధికి 27 వేల కోట్లు వడ్డీ లేని రుణాలు, బస్సుల్లో ఉచిత ప్రయాణం, పేదల కడుపు నింపడం కోసం సన్నబియ్యం, గృహ జ్యోతి, ఇవ్వటం వంటి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న అని వివరించారు,...

మహిళా సంఘాల కోఆర్డినేటర్ సిసి నరేందర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మడిపల్లి భాస్కర్ గౌడ్, రేపల్లెవాడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బండి శీను,. కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

# రాష్ట్రవ్యాప్తంగా వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలి

## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క..



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 24,**బుధవారం రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా, సమగ్ర సమన్వయంతో ఆయా నియోజకవర్గ కేంద్రాల్లో నిర్వహించాలని ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మల్లు విక్రమార్క మల్లు కలెక్టర్లను ఆదేశించారు. మొత్తం 3.50 లక్షల మంది స్వయం సహాయక సంఘాల మహిళలకు రూ. 304 కోట్ల విలువైన వడ్డీ లేని రుణాలు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి మంత్రులు, ఎమ్మెల్యేలు హాజరవుతారని, ముందస్తుగా సమాచారం అందించి సమన్వయాన్ని బలోపేతం చేయాలని చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్‌కు సూచించారు.

డిప్యూటీ సీఎం మాట్లాడుతూ, గత ప్రభుత్వం వడ్డీ లేని రుణాల పథకాన్ని విస్మరించిందని, ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళల ఆర్థిక సాధికారత కోసం ఈ పథకాన్ని మరోసారి విస్తృతంగా పునరుద్ధరించినట్లు తెలిపారు. ఇప్పటి వరకు రెండు%–%మూడు విడతలుగా రాష్ట్రవ్యాప్తంగా మహిళా సంఘాలకు రుణాలు పంపిణీ చేసినట్లు, రేపు మరోసారి పెద్ద ఎత్తున ఈ రుణాలను అందించనున్నట్లు వివరించారు. రాష్ట్రంలో ఇటీవల నిర్వహించిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని కలెక్టర్లు అత్యంత విజయవంతంగా నిర్వహించారని ప్రశంసిస్తూ, నాణ్యమైన చీరలను అందుకున్న మహిళలు వ్యక్తపరిచిన ఆనందాన్ని గుర్తుచేశారు.

వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి సీతక్క, చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్ తదితరులు పాల్గొన్నారు.

ఐ డి ఓ సి కార్యాలయం సమావేశం నుండి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యచందన మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.


వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులు మాట్లాడుతూ, రేపు అన్ని అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాల్లో వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమాలను అత్యంత శ్రద్ధతో, సమయపాలనతో, ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. మహిళా సంఘాలకు ఈ రుణాల పంపిణీ కార్యక్రమం ప్రభుత్వ అత్యంత ప్రాధాన్య కార్యక్రమంగా ఉన్నందున ఏ శాఖ ఆలస్యం జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.

అదేవిధంగా, జిల్లాలో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని తక్షణం పూర్తిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి మండలం, ప్రతి గ్రామానికి చీరలు వేగంగా చేరేందుకు సంబంధిత అధికారులతో సమన్వయం బలోపేతం చేయాలని సూచించారు.

జిల్లాలోని అన్ని మండలాల్లో డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల పరిస్థితిపై ః నిర్మాణంలో ఉన్నవి, పూర్తైనవి, కేటాయించినవి ః పూర్తి వివరాలతో నివేదికలను వెంటనే సమర్పించాల్సిందిగా కలెక్టర్ ఆదేశించారు. ప్రతి గ్రామంలో ఈ ఇండ్ల కేటాయింపులు పేదలు, నిజంగా అవసరం ఉన్న నిరుపేద కుటుంబాలకు మాత్రమే అందేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు.

ఈ సమావేశంలో హౌసింగ్ పీడీ రవీంద్రనాథ్ సహా సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రమాదవశత్తు కుంటలో పడి వ్యక్తి మృతి



**నవంబర్ 24 (సీ కే న్యూస్) చేగుంట :**చేగుంట మండల్ మక్కారాజ్ పెట్ గ్రామం లో కాలకృత్యాలకు వెళ్లిన వ్యక్తి కుంట లో కాలుజారి మరణించిన సంఘటన గ్రామం లో చోటు చేసుకుంది,విషయం తెలుసుకున్న చేగుంట ఎస్ ఐ 2బిక్య నాయక్, తన సిబ్బంది తో కలిసి సంఘటనానికి చేరుకుని వివరాలకు తెలిపారు, సిద్దిపేట పట్టణం, భరత్ నగర్ కి చెందిన మహమ్మద్ హర్షద్ (40) గత ఒక సంవత్సరము నుండి తన భార్య పిల్లలతో తన అత్తగారి గ్రామమైన మక్కరాజుపేట లో ఉంటూ పెయింటింగ్ పనిచేసుకుంటూ కుటుంబ సభ్యులతో కలిసి బతుకుతున్నాడు, మధ్య రాత్రి కాలకృత్యాలు కోసమని తన ఇంటి సమీపంలో గల చాన్కాన్ కుంట సమీపంలోకి వెళ్లగా ప్రమాదవశాత్తు కాలుజారి కుంటలో పడి చనిపోయినాడు అని మృతిని భార్య తహేర బేగం, ఫిర్యాదు మేరకు చేగుంట ఎస్ ఐ చైతన్య కుమార్ రెడ్డి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు, శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు,

# సీఎం సహాయనిది చెక్కులు పంపిణీ చేసిన, కాంగ్రెస్ మండల్ కమిటీ



**నవంబర్ 24 (సీ కే న్యూస్) చేగుంట:**చేగుంట మండల్ కిష్టాపూర్ గ్రామానికి చెందిన లబ్ధిదారునికి, దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ చెరుకు శ్రీనివాస్ రెడ్డి చొరవతో వచ్చిన సీఎం ఆర్ ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ పార్టీ శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు చేగుంట మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ ఆధ్వర్యంలో బాధితులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల్ జనరల్ సెక్రటరీ కొండి శ్రీనివాస్, మోజమిల్, మండల కాంగ్రెస్ ఎస్సి సెల్ అధ్యక్షులు స్టాలిన్ నర్సింలు, అయిత పరంజ్యోతి, సినియర్ నాయకులు పుర్ర ఆగం, రెడ్డిపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు నరసింహులు, రమేష్,బాధితులు తదితరులు పాల్గొన్నారు,

# మహిళలకు చీర, సారె పెట్టడం కాంగ్రెస్ ప్రభుత్వ సాంప్రదాయం.

## ఇందిరమ్మ చీరలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి.





**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు నవంబర్ 24.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో.

స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి హాజరై మహిళ సాధికారితే ప్రధాన లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం పనిచేస్తుందని, రాష్ట్రంలోని మహిళలందరికీ చీర, సారె పెట్టడం కాంగ్రెస్ ప్రభుత్వ సాంప్రదాయమని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని సాయి గణేష్ ఫంక్షన్ హాల్ లో మండల సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని. ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని లాంచనంగా ప్రారంభించారు. అంతకుముందు జ్యోతి ప్రజల్వన చేశారు

అదేవిధంగా మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో మహిళలు అభివృద్ధి చెందాలనే సంకల్పంతో ఉన్నారని తెలిపారు. కోటి మంది మహిళలు కోటీశ్వరులు కావాలని కోరుకుంటున్నారని తెలిపారు. మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యం, గృహ జ్యోతి పథకం కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్,500 రూపాయలకు ఉచిత గ్యాస్ సిలిండర్, అందిస్తుందన్నారు. సొంత ఇల్లు లేని మహిళలకు ఇందిరమ్మ ఇల్లు,ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు గ్రామ సంఘాల నుండి రెండు లక్షల రుణ సదుపాయం, మహిళా సంఘాల మహిళలకు పెట్రోల్ బంకులు, ఆర్టీసీ బస్సులు,సోలార్ విద్యుత్ ప్లాంట్లులను మహిళలకు అవకాశం కల్పించిందన్నారు.రాష్ట్రంలో కోటి మంది మహిళ గ్రూపుల సభ్యులు కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలని, పారిశ్రామికవేత్తలుగా ప్రోత్సహించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యంగా పెట్టుకున్నారని ఎమ్మెల్యే తెలిపారు. మహిళలు ఆకాశమే హద్దుగా ఎదిగే విధంగా సంకేతాన్నిచ్చేలా చీరలకు ఆకాశం రంగును ఎంచుకున్నామన్నారు. రాష్ట్రంలో ప్రతి మహిళకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేస్తామని ఎవరు ఆందోళన చెందద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ఆర్డీఓ కృష్ణారెడ్డి ఎంపీడీవో జలంధర్ రెడ్డి ఎమ్మార్వో జి దశరథ ఏపిఎం అంజయ్య ఇందిరా మహిళా సమైక్య అధ్యక్షురాలు తిరుపతమ్మ కార్యదర్శి సంగీత కోశాధికారి బాలమణి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి మాజీ ఎంపీపీ నూతి రమేష్ రాజు పట్టణ అధ్యక్షుడు కంకల కిష్టయ్య నాయకులు కుంభం వెంకట్ పాపిరెడ్డి కుంభం విద్యాసాగర్ రెడ్డి బత్తిని సహదేవ్ తుమ్మల యుగేందర్ రెడ్డి గూడూరు శివశాంత్ రెడ్డి చిలుగురి సత్తిరెడ్డి గుర్రం లక్ష్మారెడ్డి మాద శంకర్ గౌడ్ చెరుకు శివయ్య గౌడ్ అయిటిపాముల రవీంద్ర ఈతాప రాములు మామిడి సత్తిరెడ్డి పలుసం సతీష్ గౌడ్ నోముల మల్లేష్ యాదవ్ ఎలిమినేటి సత్యనారాయణ గుండు దానయ్య మామిడి నరేందర్ రెడ్డి మహిళా నాయకురాలు కేశిరెడ్డి నీరజారెడ్డి జంగం శంకర్ సిరికొండ జహంగీర్ కాసుల వెంకన్న కొండూరు సాయి యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మైసొల్ల ప్రవీణ్ కుమార్ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు సీసీలు వీబికేలు మహిళలు తదితరులు పాల్గొన్నారు

# గాంధీనగర్ గ్రామంలో ఇందిరమ్మ చీరలు పంపిణి ప్రారంభించిన మత్కేపల్లి మర్కెట్ కమిటి చైర్మన్ %డ% మండల కాంగ్రెస్ పార్టి అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు.



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ ఏనుముల రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి వర్యులు శ్రీ మల్లు భట్టి విక్రమార్క గారి ఆదేశాల ప్రకారం మాజీ ప్రధానీ స్వర్గియ ఇందిర గాంధీ జయంతి ఉత్సవలు పురస్కరించుకొని ప్రతి గ్రామంలో ఆడబిడ్డల అందరికీ ఇందిరమ్మ చీరలను పంపిణీ కార్యక్రమం మొదలుపెట్టడం జరిగింది గ్రామాలలో చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టడం వలన ఆడబిడ్డలందరు సంతోషాన్ని వ్యక్తపరుస్తూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కి తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ సంతోషాన్ని వ్యక్తపరిచారు రాబొయే రోజుల్లో మెమంతా కాంగ్రెస్ పార్టీకి అండగా ఉంటామని కాంగ్రెస్ ప్రబుత్వం అమలు చెస్తున్న ప్రజారంజక పథకాలు కొనియాడారు

ఈ కార్యక్రమంలో గాంధీనగర్ గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వంగూరి రమేష్ , గాంధీనగర్ ఇంతకాని మండల సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎంపిటీసీ సభ్యులు ఓర్సు వీరభద్రం మైనార్టీ నాయకులు షేక్ మదర్ సాహెబ్ గోగుల శ్రీను చల్లా వెంకటేష్ షేక్ బాబా షేక్ ఖాసీం బూరుగడ్డ లక్ష్మీనారాయణ గునీగంటి వీరస్వామి బోయిన రామకృష్ణ కూరపాటి రాము గోగుల వెంకట్ నకులూరి సొందు ఎడపల్లి వెంకటేశ్వర్లు గాంధీనగర్ డ్వాక్రా మహిళలు ఇందిరమ్మ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు గ్రామ పంచాయతీ కార్యదర్శి రవి ప్రసాద్ గ్రామ జిపిఓ మేడం పంచాయతీ గుమస్తాలు గ్రామ దీపిక సునీత తమ్మిశెట్టి ఉమారాణి లక్ష్మీకాంతమ్మ డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు

# నాగులవంచ గ్రామంలో ఇందిరమ్మ చీరలు పంపిణి ప్రారంభించిన మత్కేపల్లి మర్కెట్ కమిటి చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు.%డ% మండల తాసిల్దార్ బాబ్జి ప్రసాద్





**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**ఈ సందర్భంగా మర్కెట్ చైర్మన్ అంబటి మాట్లడుతూ స్వర్గీయ మాజీ ప్రధాని శ్రీమతి ఇందిర గాంధి శత జయంతి ఉత్సవాలు ని పురస్కరించుకుని రాష్ట్రంలోని ఆడబిడ్డలు కు ఇందిరమ్మ చీరలు కనుక ఇవ్వాలి అని ప్రబుత్వం నిర్ణయించిందని.తెలంగాణలో కాంగ్రెస్ ప్రబుత్వం మహిళల అబివృద్ధికి పెద్దపీట వేస్తుంది అని,వారి ఆశలు ఆకాంక్షలకు అణుగుణంగా పాలన కొనసాగిస్తుందని ఉచిత బస్ ప్రయాణం,స్వయం సహాయక సంఘలకు వడ్డీలేని రుణాలు, మహిళల ఆర్థికంగా ఎదిగే అందుకు ఇందిరమ్మ డైరీ ఏర్పటు చేస్తుంది అని,సంక్షేమం మాటల్లో కాదు%ఔ% ఇంటింటికి చేరే ప్రబుత్వ పథకాలలో కనిపిస్తుంది అని అంబటి పేర్కొన్నారు చీరలు అందుకున్న ఆడబిడ్డలు ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి వర్యులు శ్రీ మల్లు భట్టి విక్రమార్క కి కృత్షతలు తెలియజేస్తు
ఇందిరమ్మ చీరలు మాల్స్‌లో అమ్మే చీరలంత నాణ్యంగా ఉన్నాయి అని ఆనందం వ్యక్తం చేశారు
ఈ కార్యక్రమంలో %వీ=ా% బాబ్జి ప్రసాద్ ,వెలుగు ఏపీఎం నాగ పుల్లారావు ,మహిళ మండలి సమైక్య అద్యక్షురాలు కవిత ,వెలుగు సీసీ బాస్కర్ ,ప్రబుత్వ పాఠశాల %ఎవీ% కనపర్తి వెంకటేశ్వర్లు , %ఉా% బాషా,%ఖా% బిజానబి , గ్రామ దీపికాలు గురిజాల విక్టోరియా , వెంకటేశ్వరమ్మ మంద శిరిషా,పడిశాల శ్రీనివాస్.
ఇందిరమ్మ కమిటి సభ్యులు
మాజీ సర్పంచ్ కంభం వీరభద్రం , మాజీ సర్పంచ్ ఆలస్యం నాగమణి ,
గార్లపాటి కాంతరావు ,మల్లెల పకీరమ్మ ,గ్రామ కాంగ్రెస్ నాయకులు నెల్లూరి రమేష్ ఎల్లంపల్లి సతీశ్ వెచ్చ మంగ ,దేశబోయిన శ్రీనివసరావు , కాసాని బాలు ,గురజాల జయ కుమార్,గ్రామ పంచాయతి సిబ్బంది తదితరాలు పాల్గున్నరు.

# నాగులవంచ గ్రామంలో ఇందిరమ్మ చీరలు పంపిణి ప్రారంభించిన మత్కేపల్లి మర్కెట్ కమిటి చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు.%డ% మండల తాసిల్దార్ బాబ్జి ప్రసాద్





**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**ఈ సందర్భంగా మర్కెట్ చైర్మన్ అంబటి మాట్లడుతూ స్వర్గీయ మాజీ ప్రధాని శ్రీమతి ఇందిర గాంధి శత జయంతి ఉత్సవాలు ని పురస్కరించుకుని రాష్ట్రంలోని ఆడబిడ్డలు కు ఇందిరమ్మ చీరలు కనుక ఇవ్వాలి అని ప్రబుత్వం నిర్ణయించిందని.తెలంగాణలో కాంగ్రెస్ ప్రబుత్వం మహిళల అబివృద్ధికి పెద్దపీట వేస్తుంది అని,వారి ఆశలు ఆకాంక్షలకు అణుగుణంగా పాలన కొనసాగిస్తుందని ఉచిత బస్ ప్రయాణం,స్వయం సహాయక సంఘలకు వడ్డీలేని రుణాలు, మహిళల ఆర్థికంగా ఎదిగే అందుకు ఇందిరమ్మ డైరీ ఏర్పటు చేస్తుంది అని,సంక్షేమం మాటల్లో కాదు%ఔ% ఇంటింటికి చేరే ప్రబుత్వ పథకాలలో కనిపిస్తుంది అని అంబటి పేర్కొన్నారు చీరలు అందుకున్న ఆడబిడ్డలు ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి వర్యులు శ్రీ మల్లు భట్టి విక్రమార్క కి కృత్షతలు తెలియజేస్తు
ఇందిరమ్మ చీరలు మాల్స్‌లో అమ్మే చీరలంత నాణ్యంగా ఉన్నాయి అని ఆనందం వ్యక్తం చేశారు
ఈ కార్యక్రమంలో %వీ=ా% బాబ్జి ప్రసాద్ ,వెలుగు ఏపీఎం నాగ పుల్లారావు ,మహిళ మండలి సమైక్య అద్యక్షురాలు కవిత ,వెలుగు సీసీ బాస్కర్ ,ప్రబుత్వ పాఠశాల %ఎవీ% కనపర్తి వెంకటేశ్వర్లు , %ఉా% బాషా,%ఖా% బిజానబి , గ్రామ దీపికాలు గురిజాల విక్టోరియా , వెంకటేశ్వరమ్మ మంద శిరిషా,పడిశాల శ్రీనివాస్.
ఇందిరమ్మ కమిటి సభ్యులు
మాజీ సర్పంచ్ కంభం వీరభద్రం , మాజీ సర్పంచ్ ఆలస్యం నాగమణి ,
గార్లపాటి కాంతరావు ,మల్లెల పకీరమ్మ ,గ్రామ కాంగ్రెస్ నాయకులు నెల్లూరి రమేష్ ఎల్లంపల్లి సతీశ్ వెచ్చ మంగ ,దేశబోయిన శ్రీనివసరావు , కాసాని బాలు ,గురజాల జయ కుమార్,గ్రామ పంచాయతి సిబ్బంది తదితరాలు పాల్గున్నరు.

## ఇందిరమ్మ మహిళా శక్తి చీరల పంపిణీ.



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు నవంబరు 24.యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో.

స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి హాజరై మహిళ సాధికారితే ప్రధాన లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం పనిచేస్తుందని, రాష్ట్రంలోని మహిళలందరికీ చీర, సారె పెట్టడం కాంగ్రెస్ ప్రభుత్వ సాంప్రదాయమని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు.

మహిళా శక్తి పథకంలో భాగంగాఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని లాంచనంగా ప్రారంభించారు. అంతకుముందు జ్యోతి ప్రజల్వన చేశారు

అదేవిధంగా మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో మహిళలు అభివృద్ధి చెందాలనే సంకల్పంతో ఉన్నారని తెలిపారు. కోటి మంది మహిళలు కోటీశ్వరులు కావాలని కోరుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ఆర్డిఓ కృష్ణారెడ్డి ఎంపీడీవో జలంధర్ రెడ్డి ఎమ్మార్వో జి దశరథ ఏపిఎం అంజయ్య ఇందిరా మహిళా సమైక్య అధ్యక్షురాలు తిరుపతమ్మ కార్యదర్శి సంగీత కోశాధికారి బాలమణి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి మాజీ ఎంపీపీ నూతి రమేష్ రాజు పట్టణ అధ్యక్షుడు కంకల కిష్టయ్య నాయకులు కార్యకర్తలు సీసీలు వీబికేలు మహిళలు తదితరులు పాల్గొన్నారు ద

## విద్యార్థులకు మానవ హక్కులపై అవగాహన సదస్సు....

- డీజీసీఈవో అండ్ చైర్మన్ డాక్టర్ విజయ్ మోహన్ రావు....



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ చర్ల ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 24,

చర్ల మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు డీజీసీఈవో అండ్ చైర్మన్ డాక్టర్ విజయ్ మోహన్ రావు ఆద్వర్యంలో సోమవారం హ్యూమన్ రైట్స్ పై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యార్థి దశలోనే చక్కని ప్రవర్తన, క్రమశిక్షణతో మేలగాలని, తల్లిదండ్రులను పెద్దలను గౌరవించే విధంగా ఉండాలని అన్నారు. పల్లె ప్రాంతాల నుంచి పట్టణాల కు వచ్చి డ్రగ్స్ బారిన పడుతూ తల్లిదండ్రులను విస్మరిస్తున్నారని ఈ సందర్భంగా విద్యార్థులకు హితబోధ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రధానోపాధ్యాయులు నరేంద్ర, డీజీసీఈవో డాక్టర్ సీహెచ్ ప్రవీణ్ రావు, జాతీయ ఎస్టీ హక్కుల చీఫ్ డాక్టర్ జవ్వాజి దిలీప్ కుమార్, జిల్లా కోఆర్డినేటర్లు పెదపూడి కనక రాజు, జీ చిరంజీవి, మండల నాయకులు ముఖ్య సలహాదారు, ఉపాధ్యక్షుడు డాక్టర్ ఎలిపి యేసు జీవం, ప్రెసిడెంట్ మిస్టర్ కొర్రా బాబు రావు, సెక్రటరీ మిస్టర్ తన్నీరు కృష్ణ, జాయింట్ సెక్రటరీ తెల్లం శ్రీనివాస రావు, కోశాధికారి మేకల శ్రీనివాస్ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించిన హౌసింగ్ ఏఈ స్లాబ్ లెవల్ కి చేరిన ఇండ్లు



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.చింతకాని మండలం చిన్న మండవ గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్ళను కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మరీదు నరేష్ ఆధ్వర్యంలో హౌసింగ్ ఏఈ సుప్రియ పరిశీలించారు. ఈ సందర్భంగా మరీదు నరేష్ మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ పథకం మండలంలోని ఇల్లు లేని నిరుపేదలకు ఆసరుగా నిలుస్తున్నాయనని,. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను ఎంపికైన లబ్ధిదారులు ముమ్మరంగా చేపట్టారని, త్వరలోనే మొదటి విడత నిర్మాణాలు పూర్తికాననట్లు తెలిపారు. అనంతరం ఏ ఈ సుప్రియ మాట్లాడుతూ .ఈ ఏడాది ఆగస్టులో లబ్ధిదారులు ముగ్గులు పోసుకొని నిర్మాణాలు పిల్లర్లు ఏర్పాటు చేసుకొని బేస్మెంట్ వరకు లెవెల్ ఇండ్ల నిర్మాణాలు కొనసాగుతూ.స్లాబ్ లేవల్ వరకు వచ్చాయని, కొందరు లబ్ధిదారులు స్లాబులు వేసుకోగ ఆ ఇళ్లను పరిశీలించినట్లు తెలిపారు. ప్రభుత్వం సూచించిన నిబంధనల మేరకు స్లాబ్ ఏరియా 800 అడుగుల నుంచి 900 లోపు ఉండాలని అన్నారు..లబ్ధిదారులు ఇల్లు నిర్మించుకుంటున్నారని తెలిపారు. స్లాబ్ నిర్మాణం పూర్తయిన లబ్ధిదారులకు త్వరలోనే బిల్లులు మంజూరు అవుతాయని ఏఈ తెలిపారు.......

# మహిళల అభివృద్ధే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం





- ధర్మోజి గూడెంలో మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ
- మహిళల ఆత్మవిశ్వాసం, ఆత్మగౌరవం నిలబడేలా ఇందిరమ్మ చీరలు.
- బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బత్తుల శ్రీహరి

సికె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి ( శ్రీనివాస్) నవంబర్ 24:మహిళల ఆత్మవిశ్వాసం, ఆత్మగౌరవం నిలబడేలా ఇందిరమ్మ చీరల పంపిణీ చేస్తున్నామని, మహిళలు అభివృద్ధి సాధించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బత్తుల శ్రీహరి అన్నారు. చౌటుప్పల్ మండలం ధర్మోజి గూడెం గ్రామంలో సోమవారం ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని తన చేతుల మీదుగా మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీహరి మాట్లాడుతూ మహిళలను కోటీశ్వరులను చేయడమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ లక్ష్యమని, మహిళల ఆత్మగౌరవాన్ని భంగపరిచే విధంగా ఎవరు ప్రవర్తించిన ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని హెచ్చరించారు. మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి సాధించాలనేదే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు వల్లబోతూ నారాయణ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొంతం నరసింహా రెడ్డి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు రాచకొండ భార్గవ్, మాజీ ఉప సర్పంచ్ కొంతం బుచ్చిరెడ్డి,మాజీ సర్పంచ్ బద్రి లింగయ్య,మాజీ వార్డు సభ్యురాలు కొంతం పద్మ, యువజన కాంగ్రెస్ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు జువ్వి నరసింహ, బ్లాక్ కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు ఊదరి శంకర్, గ్రామ శాఖ ఉపాధ్యక్షులు దాసరి గణేష్, వల్లబోతు నరేష్, ఐతరాజు లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత.

సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు నవంబర్ 24. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ నాయకుల సమక్షంలో లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేసినారు లబ్ధిదారులు చిరంజీవి పార్వతమ్మకు 38000, చండాల రాజు 24 వేల రూపాయలు, పబ్బు ఆనందు 30 వేల రూపాయలు, లబ్ధిదారులకు మండల నాయకులు సమక్షంలో అందుకున్నారు ఎమ్మెల్యేకు సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక



కృతజ్ఞతలు లబ్ధిదారులు తెలియజేసినారు.

## పిఏసిఎస్ చైర్మన్, మరోసారి బోనగిరి బాగులు



నవంబర్ 24 (సి కే న్యూస్) చేగుంట :చేగుంట మండల కేంద్రంలో గల పిఏసిఎస్ సొసైటీ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన అనంతసాగర్ గ్రామానికి చెందిన బోనగిరి బాగులు నేడు అధ్యక్షులు గా బాధ్యతలు స్వీకరించారు, వారిని శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు, ఈ కార్యక్రమంలో

డిసిసి మేనేజర్ శశికాంత్ రెడ్డి, సెక్రటరీ సందీప్, డైరెక్టర్లు సిద్దిరాములు, వడ్ల మోహన్, తదితరులు పాల్గొన్నారు

## పేద మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణి పథకం ప్రసంశనీయం..

- అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు అందించేందుకు కృషి..
- అభివృద్ధిలో కొత్తగూడెం నియోజకవర్గం ఆదర్శంగా నిలిచింది...
- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు...
- పేద గ్రామీణ మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణి చేసిన ఎమ్మెల్యే....



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ చుంచుపల్లి/సుజాతనగర్ ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 24,నిరుపేద మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ చీరల పంపిణి పథకం ప్రసంశనీయం, గత ప్రభుత్వానికి భిన్నంగా నాణ్యమైన చీరలు అందించి పేదమహిళల సామాజిక గౌరవం పెంపొందే దిశగా నిర్ణయం తీసుకోవడం అభినందనీయమని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. చుంచుపల్లి, లక్ష్మీదేవిపల్లి మండల గ్రామీణ మహిళలకు ఎన్ కే నగర్ కమ్మ కల్యాణ వేదికలో ఇందిరమ్మ చీరలు అందించారు. సుజాతనగర్ మండల గ్రామీణ మహిళలకు మండలంలో రైతువేదికలో చీరలు పంపిణి చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ కుటుంబ బాధ్యతలు మోసే మహిళలను గౌరవిచాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. మహిళల విద్య, ఆరోగ్యం, ఉపాధి కల్పన వంటి అంశాలను ప్రభుత్వం ఇంకా బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. అభివృద్ధిలో కొత్తగూడెం నియోజకవర్గాన్ని ఆదర్శంగా నిలుపుతున్నామని, ప్రతి పల్లె, బస్తీలో ప్రజలకు కావాల్సిన మౌలిక వసతులైన రోడ్లు, విద్యుత్తు, త్రాగునీరు, డ్రైన్ల నిర్మాణాలు పూర్తిచేశామని, భారీ తరహా ప్రాజెక్టులు పూర్తిచేస్తున్నామని తెలిపారు. సంక్షేమ పథకాల అమలులో ఎలాంటి అవినీతికి చోటులేకుండా పారదర్శకంగా అమలుచేస్తున్నామని తెలిపారు. మునుపెన్నడూ లేనివిధంగా నియోజకవర్గం అన్నిరంగాల్లో అభివృద్ధి సాధిస్తోందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి, మాజీ కొత్తగూడెం మున్సిపల్ వైస్ చైర్మన్ ఎస్ కె సాబీర్ పాషా, ఆర్డీవో మధు, చుంచుపల్లి తహసీల్దార్ కృష్ణ, లక్ష్మీదేవిపల్లి తహసీల్దార్ శిరీష, నాయకులు వాసిరెడ్డి మురళి, సలిగంటి శ్రీనివాస్, సొసైటీ చైర్మన్ మండే హన్మంతరావు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి.



తెలంగాణ రెండవ పిఆర్సి అమలు చేయాలి.

సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.చింతకాని 12'వ మండల మహాసభ సమావేశం ఆదివారం

%ఖుఖీ% భవన్ ఖమ్మం నందు జరుపబడింది. ఈ సమావేశాల్లో టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు దుర్గా భవాని గారు మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న ఐదు డిఎ లను విడుదల చేయాలని మరియు పిఆర్సి రిపోర్టు తెప్పించుకొని 2023 జూలై నుండి అమలు చేయాలని, ఉపాధ్యాయులకు మరియు ఉద్యోగులకు హెల్త్ కార్డులు సత్వరమే అందించాలని, ఉద్యోగుల యొక్క సర్వీస్ రూల్స్ రూపొందించాలని ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా కోరారు.... ఈ సమావేశంలో 2025- 26 సంవత్సరానికి గాను నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

చింతకాని మండల నూతన

అధ్యక్షులుగా జిడిఎస్ వి రమణలి జడ్.పి.హెచ్.ఎస్ ప్రొద్దుటూరు, ప్రధాన కార్యదర్శిగా తోటకూరి శ్రీనివాసరావు ఎంపీపీ ఎస్ పాతర్లపాడు (%ఎజ%) గార్లను ఎన్నుకొన్నారు.. ఉపాధ్యక్షులుగా బి. ప్రీతం ఈ భాగ్య కోశాధికారిగా ఉదారపు నాగేశ్వరరావు,

ఆడిటర్ గా జి జమలయ్య మరియు కార్యదర్శులుగా ఎం సుధాకర్ రావు పి పుల్లారావు పి శంకర్ రెడ్డి

పి నరసింహారావు(%ఖీఔఖీ) %సిహెచ్ సునీత

ఎం విజయలక్ష్మి( కెజిబివి) ఎన్నుకున్న నూతన కమిటీ చే ఎలక్షన్ నిర్వహించిన జి రామకృష్ణ గారు, వాసం రాంబాబు ప్రమాణస్వీకారం చేయించారు. మండల ఇన్చార్జి వల్లంకొండ రాంబాబు సూచనలు చేశారు

ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు మాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకొని ఎల్లప్పుడు ఉపాధ్యాయులు సంక్షేమం కోసం ముందుగా ఉంటామని తెలియజేశారు. రాష్ట్ర నాయకులు దుర్గా భవాని , జిల్లా నాయకులు రంజాన్, పారుపల్లి నాగేశ్వరావు నూతన నాయకత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు

## చింతకాని గ్రామంలో ఇందిరమ్మ చీరలను పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.చింతకాని గ్రామంలో ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా ఆడబిడ్డలకు కానుకగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు మరియు తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మధిర ముద్దుబిడ్డ మన ప్రియతమ నాయకులు బట్టి విక్రమార్క ఆదేశాల మేరకు ఆడబిడ్డలకు కానుకగా చీరలను అందించడం జరిగినది ఈ కార్యక్రమానికి హాజరైన ముఖ్య అతిథులు నరేందర్ రెడ్డి అలాగే గ్రామ దీపికలు మరియు చింతకాని కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఎస్కే అబ్దుల్ మజీద్ శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయ కమిటీ చైర్మన్ ఎండపల్లి శ్రీనివాసరావు ఇందిరమ్మ కమిటీ సభ్యులు కొమ్మిని మస్తానమ్మ బండి సుశీల ఉప్పల సైదేశ్వర రావు కిలారు మనోహర్ బాబు చెరుకుపల్లి అరుణ మరియు మల్లెల వెంకటేశ్వర్లు పొట్ల నాగేశ్వరరావు మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎస్.కె కాసిం. సూత్రపు రాంబాబు రహమతుల్లా అలాగే గ్రామ పెద్దలు పాల్గొనడం జరిగినది

## ఇమ్మడి రమాదేవి కి ఘన సన్మానం...

- స్వేరోస్ ఆధ్వర్యంలో బోనకల్ జూనియర్ కళాశాల అధ్యాపకుల సత్కారం...
- సేవా భావంతో ముందుకు సాగుతున్న ఇమ్మడి కాశయ్య కుటుంబం...
- సమాజ సేవకు గుర్తింపుగా ప్రత్యేక కార్యక్రమం...



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి. మధిర స్వేరోస్ ఆధ్వర్యంలో బోనకల్ జూనియర్ కళాశాల అధ్యాపకులు, ఇమ్మడి రమాదేవి ను ఘన సన్మానం చేశారు. సమాజ సేవ పట్ల అంకితభావంతో ముందుకు సాగుతూ పేద విద్యార్థుల విద్యాభివృద్ధి, అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు అండగా నిలుస్తూ అనేక కార్యక్రమాలు చేపడుతున్నందుకు గుర్తింపుగా ఈ సత్కారం నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యాపకులు మాట్లాడుతూ, ఇమ్మడి కాశయ్య కుటుంబం సేవా కార్యక్రమాలు యువతకు ఆదర్శంగా నిలుస్తున్నాయని, ఇమ్మడి కుటుంబ సహకారంతో అనేక కుటుంబాలు వెలుగు చూశాయని పేర్కొన్నారు. మధిర నియోజకవర్గం స్వేరోస్ అధ్యక్షులు శాంపోంగు శ్యామ్ సుందర్ ప్రతినిధులు ఇమ్మడి రమాదేవి ను అభినందిస్తూ, ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తరించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, స్వేరోస్ సభ్యులు, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

# సామాజిక కార్యకర్త బక్క జడ్సన్ ని బేషరతుగా విడుదల చేయాలి.

- 2024 మార్చి నుండి రిటైర్డ్ అయిన ఉద్యోగుల బకాయిల
- సాధన కమిటీ డిమాండ్.

సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.
2024 మార్చి నుండి రిటైర్డ్ అయిన ఉద్యోగుల బకాయిలను వెంటనే చెల్లించాలని గవర్నర్ కార్యాలయంలో మూడుసార్లు మెమోరాండం ద్వారా విన్నవించినా గవర్నర్ స్పందించకపోవడంతో మరోసారి రాజ్ భవన్ కు ఆధారాలతో వెళ్లిన జడ్సన్ గారిని రాజ్ భవన్ లోకి అనుమతించక,అరెస్టు చేయడం అక్రమం అన్యాయం
అని జిల్లా బాధ్యులు అంబటి శాంతయ్య,కంచుమర్తిపుల్లయ్య,వేములమాధవరావు అన్నారు.జడ్సన్ ని వెంటనే బేషరతుగా విడుదలచేయాలి. కాగ్ఇచ్చినరిపోర్టుప్రకారం2024 -25 ఆర్థిక బడ్జెట్లో సుమారు 12,800 కోట్లు రిటైర్ అయిన ఎంప్లాయిస్కుబడ్జెట్లోమంజూరు చేసినట్లు తెలిసింది. దీనిని రాష్ట్ర ప్రభుత్వం ఇతరత్రా సంక్షేమ పథకాలకు వాడుకొని రిటైర్అయినప్రభుత్వఉద్యోగులకుచెల్లించకుండాకాలయాపన చేస్తుంది. రిటైర్డ్ ఉద్యోగుల బకాయిలపైవెంటనేచెల్లించాలి, లేనిచోఉద్యోగులందరిఆగ్రహానికి ప్రభుత్వం గురి కావాల్సి వస్తుందని తెలిపిన సామాజిక కార్యకర్త భక్కా జడ్సన్
గారిని అక్రమంగా అరెస్టు చేయడంతీవ్రంగాఖండిస్తున్నాము. ఇప్పటికైనా ప్రభుత్వం 2024 మార్చి నుంచి రిటైర్మెంట్ అయిన ప్రభుత్వ ఉద్యోగులకు వారికిరావలసినప్రయోజనాలను వెంటనే చెల్లించాలని, లేనిపక్షంలో అదే రాజ్ భవన్ దగ్గర పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని వారుతెలిపారు.

## అక్రమంగా గ్రావెల్ మట్టి తరలిస్తున్న ట్రాక్టర్లు పట్టివేత...

- అక్రమంగా గ్రావెల్, ఇసుక తరలిస్తే చర్యలు తప్పవు...
- తహసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు...



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ భద్రాచలం ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 24, అక్రమంగా గ్రావెల్ మట్టి, ఇసుకను తరలిస్తే చర్యలు తప్పవని భద్రాచలం తహసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం పట్టణంలో అనుమతులు లేకుండా గ్రావెల్ మట్టిని తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు భారీగా పెనాల్టీ విధించారు. ఈ సందర్భంగా ధనియాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... భద్రాచలం పట్టణ శివారులో అక్రమంగా గోదావరి గర్భం నుంచి ఇసుకను తోడుతున్నారనే సమాచారంతో ఇటీవల ట్రెంచ్ కొట్టడం జరిగిందని, అదేవిధంగా అనుమతులు లేకుండా గ్రావెల్ మట్టిని రవాణా చేస్తున్నారని సమాచారం అందడంతో ట్రాక్టర్లను అదుపులోకి తీసుకోవడం జరిగిందని తెలియజేశారు. కావున అక్రమంగా మట్టిని, ఇసుకను రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## క్రిస్టియన్ జేఏసీ గ్రాండ్ క్రిస్మస్ మహోత్సవము బ్రోచర్ను విడుదల...

కార్యక్రమంలో పాల్గొన్న క్రిస్టియన్ జాయింట్ యాక్షన్ కమిటీ, తల్లాడ మండల సేవకులు...




తల్లాడ, నవంబర్ 24 (సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ )::: మండల కేంద్రంలోని నారాయణపురం క్రీస్తు సంఘం ఆవరణంలో మండల సేవకుల ఆధ్వర్యంలో క్రిస్టియన్ జేఏసీ గ్రాండ్ క్రిస్మస్ మహోత్సవ బ్రోచర్లను విడుదల చేశారు, ఈ సందర్భంగా క్రిస్టియన్ జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు మాట్లాడుతూ డిసెంబర్ ఆరవ తేదీన ఖమ్మం ఎస్ ఆర్ బి జె ఎన్ ఆర్ డిగ్రీ కాలేజ్ గ్రౌండ్స్ లో జరగబోయే ఈ మహోత్సవానికి గాను వాక్యోపదేశలుగా పాస్టర్ జాన్ వెస్లీ, ప్రఖ్యాత సంగీత దర్శకులు ఏఆర్ స్టీవెన్సన్, మరియు రాష్ట్ర మంత్రులు హాజరవుతున్నారని వీరితోపాటు ముఖ్య అతిథులుగా బిషప్ నారినేని జాకబ్, రెవరెండ్ కే పద్మారావు, రెవరెండ్ తప్పేట సౌరీ, పాల్గొంటున్నారని ఈ సందర్భంగా తెలియజేశారు
అదేవిధంగా మండలంలో ఉన్న సేవకులు వారి కుటుంబాలతో సంఘ విశ్వాసులతో పెద్ద ఎత్తున పాల్గొని దేవుని దీవెనలు పొందవలసినవి కమిటీ వారు తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో మండల సేవకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సీతంపేట గ్రామంలో ఇందిరమ్మ చీరల పంపిణీ.



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.చింతకాని మండలం సీతంపేట గ్రామంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇందిరమ్మ చీరల పంపిణి కార్యక్రమం ప్రారంభించిన శాఖ అధ్యక్షులు కొత్తపల్లి బసవయ్య, మాజీ సర్పంచ్ నారపోగు కొండలరావు, మాజీ ఎంపీటీసీ నారపోగు యాకోబు.. ఈ కార్యక్రమంలో గ్రామ దిపిక జక్కుల నాగమణి, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు, గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు కాటమనేని పుల్లయ్య, బయ్యాన శుభాస్, పోలూరి శ్రీను, ఆవుల లింగయ్య, జాల రమేష్, నారపోగు మల్లయ్య మరియు ఇందిరమ్మ కమిటీ మెంబెర్స్ పోలూరు భవాని, జాల శ్రీనివాసరావు, కంపాటి వెంకటేశ్వర్లు, రాగ వెంకట్రావు మరియు మహిళలు పాల్గొన్నారు.

# శ్రమయేవ జయతే.. జిల్లా సమిష్టి కృషి ఫలితం జాతీయ అవార్డు...

### కలెక్టర్ జితేష్ వి. పాటిల్




సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 24,జిల్లా నీటి సంరక్షణలో సాధించిన విశిష్ట విజయాలకు గాను ప్రతిష్ఠాత్మక 'జల్ సంచయ్-జన్ భాగీదారీ' జాతీయస్థాయిలో కేటగిరీ-3లో రాష్ట్రంలో మొదటి స్థానాన్ని సాధించడం మరియు విశిష్ట ఫలితానికి గుర్తింపుగా కేంద్ర ప్రభుత్వం రూ.25 లక్షల నగదు బహుమతిని ప్రకటించిన సందర్భంగా జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ , అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జెడ్పీ సీఈఓ నాగలక్ష్మి, సెంట్రల్ వాటర్ బోర్డ్ కమిషన్ మెంబర్ పృధ్వీరాజ్ కలిసి జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నీటి సంరక్షణకు చేపట్టిన ప్రతి కార్యక్రమం అధికారుల నిబద్ధత, గ్రామస్థాయి వర్గాల ప్రాముఖ్యతతో విజయవంతమైందని పేర్కొన్నారు. శ్రమయేవ జయతే అనే నానుడికి నిజమైన ప్రతీరూపంగా భద్రాద్రి కొత్తగూడెం నిలిచిందని, జిల్లా సాధించిన చిత్రాలు,గణాంకాలు జాతీయ స్థాయి వేదికపై చూసినప్పుడు గర్వ భావన కలుగుతోందని అన్నారు.
మొదట తక్కువ ఖర్చుతో ఇంకుడు గుంతలు ఎలా త్రవ్వాలన్న దానిపై పరిశీలన జరిపి ఎంపీడీవోలు ప్రతిపాదించిన మోడల్ను అమలులోకి తీసుకువచ్చామని, తరువాత ఉపాధి హామీ కూలీలు, పంచాయతీ వర్కర్ల తో ప్రత్యక్షంగా పాల్గొనడంతో త్రవ్వకాలలో ఎదురయ్యే సమస్యలను గుర్తించగలిగామని తెలిపారు. పనికి కావాల్సిన చిన్న పరికరాలు కూడా అందుబాటులో లేకపోవడంతో "పలుగు పార" పరికరాలను జిల్లావ్యాప్తంగా పంపిణీ చేసి కూలీలకు సహాయంగా నిలిచామన్నారు. పంచాయతీ వర్కర్లు, అంగన్వాడీ సిబ్బంది, ఆశా వర్కర్లతో ప్రారంభమైన ఒక ఉద్యమంలా అన్ని శాఖల సమన్వయంతో జిల్లావ్యాప్తంగా విస్తరించి, జాతీయస్థాయిలో జిల్లాకు ఈ ప్రతిష్ఠాత్మక అవార్డు అందించిందని చెప్పారు.
అవార్డు సాధించడం ముఖ్య లక్ష్యం కాదని, భూగర్భ జలాల పరిరక్షణ, వ్యవసాయానికి నీటి అందుబాటు ఈను పెంచడం, వర్షపు నీరు భూమిలో చేరేలా చేయడం అసలు ఉద్దేశమని కలెక్టర్ స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన రూ.25 లక్షల బహుమతిని కూలీలకు త్రవ్వకాల భారాన్ని తగ్గించే యంత్ర పరికరాల కొనుగోళ్లకు వినియోగించాలన్న సూచన చేశారు. అలాగే జిల్లాలో ఇప్పటికే తవ్విన ఇంకుడు గుంతలను శుభ్రపరిచే కార్యక్రమాలు ప్రారంభించాలని, బయోచార్, ఫామ్ పా%శీ%డ్ల నిర్మాణం ద్వార నేల సారాన్ని కాపాడి భూభాగ సంరక్షణకు చర్యలు తీసుకోవాలని జిల్లా వ్యాప్తంగా సూచనలు జారీ చేశారని తెలిపారు. బయో చార్ట్ తయారీ మరియు ఫామ్ పాండ్ తవ్వకం ద్వారా మట్టిని కాపాడాలని దాని ద్వారా రైతులు అభివృద్ధి చెందుతారని ఆ దిశగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.
కార్యక్రమం చివరగా జిల్లాకు జాతీయస్థాయి గుర్తింపు తీసుకువచ్చిన జిల్లా అధికారులకు, ఎంపీడీవోలు, పంచాయతీ సిబ్బంది, వ్యవసాయ శాఖ, పోలీస్ శాఖ, వైద్యశాఖ, ఇరిగేషన్ మరియు సంబంధిత శాఖల అధికారులకు కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సర్టిఫికెట్లు, మెమెంటోలు అందజేసి సత్కరించారు. నీటి సంరక్షణ ఉద్యమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దేశానికి ఆదర్శంగా నిలిచిందని, ఈ ఉత్సాహం, ఈ కృషి అదే విధంగా కొనసాగాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

# పోక్సో కేసులో వ్యక్తికి ఏడు సంవత్సరముల జైలు శిక్ష.




సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 24,పోక్సో కేసులో వ్యక్తికి 07 ఏడు సంవత్సరాలు ఖైదీ మరియు 3 వేల రూపాయలు జరిమానా విధిస్తూ కొత్తగూడెం మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి ( పోక్సో స్పెషల్ జడ్జ్.) ఎస్. సరిత సోమవారం తీర్పు చెప్పారు. వివరాలు ఇలా ఉన్నాయి బూర్గంపాడ్ మండలం, సారపాక గాంధీనగర్ కు చెందిన యువతి తన ఫిర్యాదులో తన మైనర్ అమ్మాయినీ అదే గ్రామానికి చెందిన కల్తీ వెంకటేశ్వర్లు పై 2020 /12/09 వ తేదీన అగాయిత్యం చేయగా అట్టి విషయం పైన బూర్గంపాడ్ పోలీస్ వారికి 2020 /12/ 12 న ఫిర్యాదు చేయగా అప్పటి సబ్ ఇన్స్పెక్టర్ బి . బాలకృష్ణ కేసు నమోదు చేసుకోగ, అప్పటి సబ్ డివిజన్ పోలీస్ ఆఫీసర్ కే. ఆర్. కే. ప్రసాద్ దర్యాప్తు అనంతరం కోర్టులో చార్జ్ షీట్ దాఖలు చేశారు. కోర్టులో 10 మంది సాక్షులను విచారించారు. కల్తీ వెంకటేశ్వర్లు పై నేరం రుజువు కాగా, సెక్షన్ 9(1), రెడీ విత్ సెక్షన్ 10 పోక్సో యాక్ట్ ప్రకారం ఏడు సంవత్సరములు , భారత శిక్షా స్మృతి 354(బి) ప్రకారం మూడు సంవత్సరములు, భారత శిక్షాస్మృతి 452 ప్రకారం మూడు సంవత్సరములు జైలు శిక్ష, మూడు శిక్షలు ఏకకాలంలో అనుభవించ వలె ననియు, మూడు సెక్షన్లకు ఒక్కొక్క వేయి రూపాయల జరిమానా చొప్పున మొత్తము రూ .3000/- జరిమానా, జరిమానా చెల్లించనీ యెడల, మూడు నెలల సాధారణ కారాగార శిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ ను స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి.వి.డి. లక్ష్మి నిర్వహించారు. కోర్టు నోడల్ ఆఫీసర్ ఎస్సై డి. రాఘవయ్య ,లైజాన్ ఆఫీసర్ ఎస్. వీరభద్రం (కోర్టు డ్యూటీ ఆఫీసర్) పి.సి. మహమ్మద్ అక్రమ్ లు సహకరించారు.

# పంచాయతీ కార్యదర్శి వల్ల, మరణించిన బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని వినతి

నవంబర్ 24 (సి కే న్యూస్) చేగుంట :మెదక్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో చేగుంట మండలం పొలంపల్లి గ్రామనికి చెందిన బాధితుడు కొండి ఆంజనేయులు,మెదక్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ ను కలిసి ఇచ్చిన హామీలపై వెంటనే స్పందించి న్యాయం చేయాలని కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు, పోలంపల్లి పంచాయతీ సెక్రెటరీ వేధింపులకు ఆత్మహత్య చేసుకున్న కొండి లక్ష్మి, భర్త ఆంజనేయులు
బాధిత కుటుంబానికి, హామీ ఇచ్చిన ఆర్డిఓ, తాసిల్దార్, ఎంపీడీవో,డి ఎల్ పి ఓ, ఒక ఎకరా ప్రభుత్వ భూమిని ఇవ్వాలని, ఎస్సీ ఎస్టీ అట్టర్స్ కేస్ కాంపోజిషన్ విషయంలో కలెక్టర్ ను కలిసిన మల మహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, దీనికి సానుకూలంగా స్పందించిన కలెక్టర్,ఈ కార్యక్రమంలో
మాల మాహనాడు రాష్ట్ర కార్యదర్శి శ్యామల అశోక్, మాల మహానాడు కార్యవర్గ సభ్యులు కొండి స్వామి, డిపిఎఫ్ నాయకులు సంజీవ్, మాల మాహనాడు శంకరంపేట్ మండల అధ్యక్షుడు సంజు, దళిత సంఘాల నాయకులు,తదితరులు పాల్గొన్నారు.



# ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలి






**జర్నలిస్ట్ ల చిరకాల వాంఛ నెరవేర్చాలి**
**సీపీఐ జిల్లా కార్యదర్శి నీ కలిసిన జర్నలిస్టులు**

భద్రాద్రి కొత్తగూడెం నవంబర్ 24 (సి కే న్యూస్)
జర్నలిస్ట్ ల కోసం గంగాబిషన్ బస్తీలో కేటాయించిన స్థలానికి రక్షణ కల్పించి వెంటనే పంపిణీ ప్రక్రియ చేపట్టాలని జర్నలిస్టులు ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం ఈ మేరకు జర్నలిస్టు సీపీఐ జిల్లా కార్యదర్శి సాబిర్ పాషా ను కలిసి విన్నవించారు. తమకు పంపిణీ
చేసేందుకు కేటాయించిన 10ఎకరాల స్థలానికి రక్షణ కల్పించి పంపిణీ ప్రక్రియ పూర్తి చేయాలని కోరారు. ప్రభుత్వం జర్నలిస్టులకు స్థలం కేటాయించినప్పటికీ దానిని కొనుగోలు చేసేందుకు కొంత రుసుము చెల్లించాలని మెలిక పెట్టిందని అంత పెద్ద మొత్తంలో జర్నలిస్టు రుసుము చెల్లించలేరనీ, ఆ రుసుమును తగ్గించి సాధారణ రేట్ కు తమకు స్థలాన్ని అప్పగించాలని తద్వారా తమకు న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. స్పందించిన సీపీఐ జిల్లా కార్యదర్శి సాబిర్ పాషా ఈ అంశాన్ని స్థానిక శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు ద్వారా సీ ఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్లేలా కృషి చేస్తానని అన్నారు. అంతకు ముందు తహసీల్దార్ ను కలిసి జర్నలిస్ట్ స్థలాల మంజూరు అంశంపై చర్చించారు.



# ఆ సక్సెస్ ఫుల్ కాంబినేషన్ కోసం కళావతి!



'బేబిజాన్' తో కీర్తి సురేష్ బాలీవుడ్ కి ఎంట్రీ ఇచ్చిన సంగతి తెలిసిందే. కానీ తొలి సినిమా అమ్మడికి డిజాస్టర్ నే మిగిల్చింది. విజయంతో బాలీవుడ్ లో మరిన్ని అవకాశాలు అందుకుంటుందనుకుంటే? అందుకు ఆస్కారం లేకుండా పోయింది. ఇటు తెలుగులో కూడా అవకాశాలు రాలేదు. ప్రస్తుతం తమిళ్ లో రెండు సినిమాలు చేస్తోంది. 'రివాల్వర్ రీటా', 'కన్నె వేడి' చిత్రాల్లో నటిస్తోంది. మరి బాలీవుడ్ సంగతేంటి? అక్కడ లైట్ తీసుకున్నట్లేనా? అంటే నో ఛాన్స్ అంటూ మరో కొత్త ఛాన్స్ తో మురిపించేలా ఉంది.

**కీర్తి కి మరో బాలీవుడ్ ఛాన్స్:**

యంగ్ హీరో కార్తీక్ ఆర్యన్ కి జంటగా ఓ సినిమాలో ఛాన్స్ అందుకుందని బాలీవుడ్ మీడియాలో వార్తలొస్తున్నాయి. ఇంతకీ ఏంటా సినిమా? అంటే వివరాల్లోకి వెళ్లాల్సిందే. కార్తీక్ ఆర్యన్-లవ్ రంజన్ మరోసారి చేతులు కలిపిన సంగతి తెలిసిందే. ఇద్దరు కలిసి ఐదవ సినిమా చేస్తున్నారు. ఇందులో హీరోయిన్ గా కీర్తి సురేష్ పేరును పరిశీలిస్తున్నట్లు తెలిసిందే. ఇటీవలే లవ్ రంజన్ కీర్తికి టచ్ లో కి వెళ్లి స్టోరీ నేరేట్ చేసినట్లు ప్రచారం జరుగుతోంది. కార్తీ కూడా పాత్ర నచ్చడంతో సానుకూలంగా స్పందించిందిట. అయితే ఆ పాత్రకు సంబంధించి టెస్ట్ షూట్ నిర్వహించిన తర్వాతే హీరోయిన్ ఎంపిక ఫైనల్ అవుతుందని లవ్ రంజన్ చెప్పాడుట.

**ఫైనల్ డెసిషన్ ఎప్పుడో:**

కీర్తితో పాటు మరో నలుగురు బాలీవుడ్ హీరోయిన్లకు స్టోరీ నేరేట్ చేసారుట. అందులో ఇద్దరు భామల్ని టెస్ట్ షూట్ అనంతరం ఎంపిక చేస్తారని వార్తలొస్తున్నాయి. మరి టెస్ట్ షూట్ లో కీర్తి ఫెయిల్ అవుతుందా? పాస్ అవుతుందా? అన్నది ఇప్పుడే తేలదు. అందుకు సమయం పడుతుంది. వాస్తవానికి ఏ నటినైనా బాలీవుడ్ మేకర్స్ టెస్ట్ షూట్ నిర్వహించంచిన తర్వాత స్టోరీ నేరేట్ చేస్తుంటారు. పాత్రకు సెట్ అవుతుందా? లేదా? అన్నది అక్కడే తేల్చేస్తారు.

**కొత్త ఏడాదిలో షురూ:**

కానీ లవ్ రంజన్ తాను ఎంపిక చేసిన నలుగురు భామలు పాత్రలకు పోటా పోటీగా ఉన్నారు? అన్న ధీమాతో టెస్ట్ షూట్ కి వెళ్లకుండానే స్టోరీ నేరేట్ చేసినట్లు తెలుస్తోంది. కానీ హీరోయిన్ ఛాన్స్ అన్నది ఇద్దరికే ఉంటుంది. మరి మిగతా ఇద్దరు భామల్ని ఇతర పాత్రలకేమైనా పరిశీలిస్తున్నాడా? మరేదైనా సినిమాకు పరిశీలిస్తున్నాడా? అన్నది తేలాలి. ప్రస్తుతం ఈ ప్రాజెక్ట్ కి సంబంధించి ప్రీ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. గత చిత్రాల్లాగే బలమైన వినోదం, సంగీతం కామెడీ ఎంటర్ టైగనర్ గా సాగే చిత్రమిది. అన్ని అనుకున్నట్లు జరిగితే వచ్చే ఏడాది పట్టాలెక్కించాలని ప్లాన్ చేస్తున్నారు.



## నాని టార్గెట్ మిస్ అవుతున్నట్టేగా?



ఎంత ప్లాన్ చేసుకున్నా ఏదైనా సరే జరిగే టైమ్ వచ్చినప్పుడే జరుగుతుంది. సినిమాలు, వాటి రిలీజ్‌లు కూడా అంతే. అందుకే ముందు ఎన్ని అనుకున్నా సరే కొన్ని విషయాల వల్ల సినిమాల షూటింగులు లేటవుతూ ఉంటాయి. ఫలితంగా రిలీజ్ కూడా అనుకున్న టైమ్ కు అవదు. సినీ ఇండస్ట్రీలో అలా ఒక డేట్ అనుకుని, కుదరక మరో డేట్ కు వాయిదా పడ్డ సినిమాలెన్నో.

**రిలీజ్ డేట్ విషయంలో ప్రీ ప్లాన్డ్ గా..**

అయితే పరిస్థితులు ఎలా ఉన్నా నేచురల్ స్టార్ నాని మాత్రం తన సినిమా షూటింగ్, రిలీజ్ డేట్ విషయంలో మాత్రం చాలా ప్రీ ప్లాన్డ్ గా ఉంటారు. అందుకే ఆయన సినిమాలెప్పుడూ చెప్పిన డేట్ కే వస్తాయి. రీసెంట్ టైమ్స్ లో నాని హీరోగా వచ్చిన సినిమాలేవీ రిలీజ్ డేట్ టార్గెట్ ను మిస్ అయింది లేదు. రిలీజ్ డేట్ ను చాలా ముందుగానే అనౌన్స్ చేసే అలవాటున్న నేచురల్ స్టార్ నాని ఇప్పుడు తన టార్గెట్ ను మిస్ అవుతున్నారు. ఆ సినిమా మరేదో కాదు. ది ప్యారడైజ్. దసరా ఫేమ్ శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ

**ఆలస్యమవుతున్న ది ప్యారడైజ్ షూటింగ్**

మూవీ షూటింగ్ అనుకున్న షెడ్యూల్ ప్రకారం జరగడం లేదని, అనుకున్న దాని కంటే షూటింగ్ లేటవుతుందని తెలుస్తోంది. అందుకే ది ప్యారడైజ్ ముందు చెప్పినట్టు నెక్స్ట్ ఇయర్ సమ్మర్ లో రిలీజ్ కావడం లేదని, సమ్మర్ తర్వాత మాత్రమే ది ప్యారడైజ్ రిలీజవుతుందని అంటున్నారు.

**స్క్రిప్ట్ లేటవడం వల్లే..**

హిట్3 సినిమా తర్వాత ది ప్యారడైజ్ షూటింగ్ మొదలుపెట్టడానికి నాని శ్రీకాంత్ ఓదెల కోసం వెయిట్ చేయాల్సి వచ్చింది. స్క్రిప్ట్ లేటవడం వల్ల షూటింగ్ కూడా ఆలస్యమవుతుందని, దాని వల్ల రీసెంట్ షెడ్యూల్స్ కూడా టైమ్ ప్రకారం పూర్తవలేదని తెలుస్తోంది. తాజా సమాచారం ప్రకారం ది ప్యారడైజ్ షూటింగ్ 2026 మార్చి లాస్ట్ వీక్ వరకు పొడిగించబడుతుందని అంటున్నారు. మార్చి ఆఖరి వారం వరకు షూటింగ్ అంటున్నారంటే కచ్చితంగా సినిమా చెప్పిన డేట్ కు రాదని కన్ఫర్మ్ అయిపోవచ్చు. ఎలాగూ రిలీజ్ డేట్ టార్గెట్ మిస్ అవుతుంది కదా అని శ్రీకాంత్ ఈ మూవీని మరింత పకడ్బందీగా ప్లాన్ చేసి, ఈ సినిమాతో దసరాను మించిన సక్సెస్ అందుకోవాలని భావిస్తున్నాడట. అయితే ఈసారి మాత్రం షూటింగ్ మొత్తం పూర్తయ్యాకే రిలీజ్ డేట్ ను అనౌన్స్ చేయాలనుకుంటున్నారట మేకర్స్. సుధాకర్ చెరుకూరి భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్న ఈ సినిమాకు అనిరుధ్ సంగీతం అందిస్తున్నారు.